


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## గ్రేటర్ హైదరాబాద్

గురువారం 24 ఏప్రిల్ 2025 పేజీలు 11


## ప్రశాంతంగా ముగిసిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోలింగ్

### - రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి - 78.57 శాతం పోలింగ్





హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి బుధవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి తెలిపారు. ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించగా, మధ్యాహ్నం 2 గంటల వరకే 78.57 శాతం ఓట్లు పోల్ అయ్యాయని తెలిపారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాల్లో మొత్తం ఓటర్లు 112 మందిలో 88మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 112 ఓటర్లలో ఎక్స్ అఫిషియో మెంబర్ 31 కాగా, అందులో 22 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 81 మంది కార్పొరేటర్ల లో 66 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు 37.51 శాతం పోలింగ్ నమోదు కాగా, మధ్యాహ్నం 12 గంటల వరకు 77.68 శాతం, మధ్యాహ్నం 2 గంటల వరకు 78.57 శాతం పోలింగ్ నమోదు అయ్యింది సాయంత్రం 4 గంటల వరకు 78.57 శాతం నమోదు అయ్యింది.

ఎన్నికల పరిశీలకులు సురేంద్ర మోహన్ రిటర్నింగ్ అధికారితో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను రిసెప్షన్ సెంటర్ కు బందోబస్తుతో తీసుకువచ్చిన పిదప పరిశీలన చేసిన తర్వాత స్ట్రాంగ్ రూం లో భద్రపరిచారు. స్ట్రాంగ్ రూం వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసారు. ఈ నెల 25న ఉదయం 8గంటలకు ఓట్ల లెక్కింపు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని పన్వర్ హాల్ లో నిర్వహించడం జరుగుతుంది.

## 3 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్: ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.బుధవారం ఎమ్మెల్యే,స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి3 కోట్ల రూపాయల వ్యయంతో శ్రీనివాస్ నగర్, భవాని నగర్, మార్కండేయ నగర్, కమలానగర్ లో నిర్మించనున్న రోడ్డు,బాక్స్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, కుమారస్వామి, లక్ష్మి నారాయణ పటేల్, మణెమ్మ, యాకయ్య పాల్గొన్నారు.

## పదేళ్లలో కెసిఆర్ పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా సుభిక్షంగా ఉన్నారు



### రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పదేళ్లలో కెసి ఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సంతోషంగా సుభిక్షంగా ఉన్నా రని కూకట్‌పల్లి నియోజకవర్గం శాసన సభ్యులు మాధవన్ కృష్ణారావు పేర్కొన్నారు. మిగతా 2లో

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### కొండాపూర్ పాఠశాల భవనానికి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన



కొండాపూర్,మేజర్ న్యూస్ : విద్యాభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి నా యకత్వంలోని కాంగ్రెస్ ప్రభు త్వం పెద్దపీట వేస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. బుధవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి లో గల ప్రభుత్వ ప్రైమరీ %ం% హై స్కూల్ ఆవరణలో సిఎస్ఆర్ నిధులతో రూ. 2 కోట్ల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే నూతన పాఠశాల భవన నిర్మాణం పనులకు జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి,కార్పొరేటర్లు హమీద్ పటేల్,ఉప్పలపాటి శ్రీకాంత్ లతో తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అధు నాతన సకల హంగులతో, కొత్త సొగసును సంతరించుకుంటున్నాయి. మిగతా 2లో

# చెట్టు కిందే ఎమ్మెల్యే 'రచ్చబండ'

- మల్కాజిగిరిలో క్యాంప్ ఆఫీస్ లేదని చాకిరేవు పెట్టిన 'మర్రి'
- సర్కిల్ కార్యాలయం ఎదుట బైఠాయింపు - ప్రజల ఆర్జీల స్వీకరణ
- మల్కాజిగిరిలో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి వినూత్న నిరసన
- మల్కాజిగిరిలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఎప్పుడు ఇస్తారు..?



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ సత్వరమే అమలు చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. అదే విధంగా మల్కాజిగిరి నియోజక వర్గంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లేక పోవడంతో మిగతా 2లో

# చెట్టు కిందే ఎమ్మెల్యే 'రచ్చబండ'



**మొదటిపేజీ తరువాయి...** బుధవారం ఆయన జీహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ కార్యాల యం ఎదుట చెట్టు కిందనే కూర్చుని వినూ త్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, చెట్టుకింద కుర్చీ, టేబుల్ వేసుకుని తన వద్దకు వచ్చిన ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించి, ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సంబంధిత అధి కారులను, ఎమ్మెల్యే ఫోన్ ద్వారా ఆదేశించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...గ్రేటర్ హైదరాబాదులో ఒక్క మల్కాజిగిరి నియోజక వర్గంలోనే ఎమ్మెల్యేకు క్యాంప్ ఆఫీస్ లేదని, అనేక సార్లు తాను సంబంధిత అధికారులను కలిసి విజ్ఞప్తి చేసినా వారి నుంచి ఎటువంటి స్పంద న రాలేదన్నారు. దీంతో తానే స్వయంగా మల్కాజిగిరి మున్సిపల్ సర్కిల్ కార్యాల యం వద్ద చెట్టు కింద కుర్చీ, టేబుల్ వేసు కొని కూర్చుని ఇదే క్యాంపు ఆఫీసనుకుని
ప్రజలు ఇచ్చే అర్జీలను స్వీకరించానని చెప్పారు. ఇందులో ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన రూ 500 లకు గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ పథకాలను తమకూ అమలు చేయాలని అర్హులైన ప్రజలు కోరుతు న్నారని తెలిపారు. అలాగే వికలాంగులకు ఇచ్చే సదరం సర్టిఫికెట్ కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త స్కీముల ద్వారా వికలాంగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని చెప్పారు. నేటికీ అర్హులైన పేదలకు కొత్త పెన్షన్లు అందకపోవడం, ప్రజా పాలనలో దర ఖాస్తు చేసుకున్న వారికి కూడా కొత్త రేషన్ కార్డులు మంజూరు కాక పోవడం, ఇందిరమ్మ ఇండ్లు ఎప్పుడు ఇస్తారని, రాజీవ్ యువ వికాస్ పథకాలు తమకు ఎప్పుడు అందుతా యని పేద ప్రజలు తమను అడిగారని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సమస్యలను తాను అధికారుల దృష్టికి తీసుకెళ్తే దాటవేత ధోరణిలో సమాధానాలు చెబుతు న్నారని వాపోయారు. మరి ముఖ్యంగా కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మల్కాజిగిరికి మినహా దాదాపు అన్ని నియోజకవర్గాలలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లు నిర్మించారని చెప్పారు. మల్కాజిగిరి నియోజకవర్గంలోని ప్రజలు తమ సమస్యలను విన్నవించుకు నేందుకు ఎమ్మెల్యేని కలిసేందుకు వీలుగా గా క్యాంప్ ఆఫీస్ లేకపోవడం శోచనీయమ న్నారు. ఈ సమస్యను తాను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తే, జిహెచ్ఎంసి కమిషనర్ కి, అక్కడి నుండి అడిషనల్ కమిషనర్ (ఎస్టేట్స్), జోనల్ కమిషనర్ నుండి డిప్యూటీ కమిషనర్ కి తెలియజేయాలని సమాధానం చెబుతూ తిప్పుతున్నారు తప్పితే, పనులు మాత్రం చేయడం లేదని ఎమ్మెల్యే ఆవేదన వెలిబుచ్చారు. అదే విధంగా ఎమ్మెల్యేకి ప్రభుత్వం తరుపున వ్యక్తిగత సహాయకుడు (పీఏ)ని కేటాయించాల్సిన అవసరం ఉందని దీని కోసం తాను పలు మార్లు అసెంబ్లీ సెక్ర టరీ, జిఏడి, అధికారులకు తెలియజేసినా స్పందన లేకపోవడం వల్లనే తాను మల్కాజి గిరి మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ఎదుట చెట్టు కింద కూర్చుని నిరసన వ్యక్తం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మల్కాజిగిరి నియోజక వర్గం ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే, ఆ ప్రాంతంలోనే (అవసరమైతే కలెక్టర్ కార్యాల యం సమీపంలోనైనా) కూర్చొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రాజ శేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు ఎన్.జగదీష్ గౌడ్, ఏకే మురుగేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురాంరెడ్డి, తెలంగాణ ఉద్యమకా రులు వెంకన్న,తోట నాగేష్, మహ్మద్ ఉస్మాన్, ఉష శ్రీ, జీకే హనుమంత రావు, అమీనుద్దీన్, రాముయాదవ్, మండలి చిన్నాయాదవ్, శివకుమార్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## పదేళ్లలో కెసిఆర్ పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా సుభిక్షంగా ఉన్నారు

**మొదటిపేజీ తరువాయి...** బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శేరిలింగంపల్లి, కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు .. కార్పొరేటర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 27వ తేదీన వరంగల్లో జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చేలా చూడాలని కోరారు.. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పరిపాలనను ప్రజలకు వివరించి.. బిఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో ఎంతోమంది నిరుపేదలకు సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి పొందామో ..రైతులకు జరిగిన మేలు గురించి అన్ని వివరించి ప్రజలకు తెలిసేలా వివరించాలన్నారు. అదేవిధంగా ప్రజలందరూ కూడా స్వచ్ఛందంగా తరలివచ్చేటట్లు వారికి గత ప్రభుత్వ పరిపాలన విధానాన్ని... నేడు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను తెలపాలని సూచించారు. అలాగే సభకు వచ్చిన వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచినీరు, భోజన సదుపాయం నాయకులు, కార్యకర్తలు దగ్గరుండి చూసుకోవాలని సూచించారు... ఎండలు తీవ్రత అధికంగా ఉండటం వల్ల మంచినీటి సదుపాయంకు అంతరాయం కలగకుండా.. ఎటువంటి ఇబ్బంది ఉన్నా నేరుగా తనకి ఫోన్ చేయాలని తెలిపారు... ఈ రజతోత్సవ వేడుకలను ఒక పండగ వాతావరణం గా చేసుకోవాలని.. ఎంతో కష్టపడి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు.. గత పదేళ్లుగా ఎంతో అభివృద్ధి చేసుకున్న రాష్ట్రం.. నేడు వ్యాపారాలు లేక చెరువులు, ప్రాజెక్టులు ఎండిపోయి భూగర్భ జలాలు అడుగంటిపోయి అటు రైతులకు ఇటు ప్రజలకు ఇబ్బందులు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**మొదటిపేజీ తరువాయి...** చూడముచ్చటైన తరగతి గదులు%ౌ%. క్లాస్‌రూంలో డ్యూయల్ డెస్క్‌లు.. విద్యుత్తు వెలుగులు.. పరిశుభ్రమైన టాయిలెట్లు.. స్వచ్ఛమైన మంచినీళ్ల ట్యాంక్‌లు.. వంటగదులు.. భోజనశాలలు.. వాకింగ్ ట్రాక్‌లు.. చుట్టూ ప్రహరీలు.. ఇలా అనేక సకల సదుపాయాలతో విద్యార్థులు ఏకాగ్రతతో నిశ్చింతగా చదువులు కొనసాగించేందుకు అవసరమైన ఆహ్లాదకర వాతావారణాన్ని పంచిపెడుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పని చేస్తున్నమన్నారు. నిర్మాణ పనులను నాణ్యతగా చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నీరుడి గణేష్ ముదిరాజ్, ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, బుడుగు తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, మంగళరాపు తిరుపతి పటేల్, నరసింహ సాగర్, బసవరాజు, లక్ష్మి బాయి, తిరుపతి యాదవ్, స్వామి సాగర్, వెంకటి, షణ్ముఖ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నాం

### కార్పొరేటర్లు పూజిత గౌడ్,జగదీశ్వర్ గౌడ్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ సీసీ రోడ్లకు శంకుస్థాపనలు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు. మాదాపూర్,హఫీజ్‌పేట్ డివిజన్ లలో ఆయా కార్పొరేటర్లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ, మదినగూడా, మైత్రి నగర్ ఫేస్ 3, యూత్ కాలనీ, సాయి నగర్, జనప్రియ నగర్ ఫేస్ 1, ప్రజయ్ సిటీ కాలనీల లో రూ. 4 కోట్ల 22 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణము పనులకు కార్పొరేటర్ పూజిత గౌడ్ తో,అదేవిదంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్, కృష్ణ నగర్, సైబర్ విలేజ్, వసంత సిటీ, సంకల్ప్, మాధవ నగర్, అయ్యప్ప సొసైటీ, ద్వారక నగర్, సాయి నగర్, చంద్రనాయక్ తండా,కావూరి హిల్స్, సాయి సైబర్ హిల్స్, , యశోద హాస్పిటల్ నుండి %న్యూ% పెట్రోల్ పంపు వరకు బుట్ట కన్వెన్షన్ నుండి %జచీ% తండా వరకు సర్వే ఆఫ్ ఇండియా, గుట్టల బేగం పెట్ కాలనీల లో రూ. 8 కోట్ల 32 లక్షల 20 వేల రూపాయల అంచనావ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ గాంధీ బుధవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవకర్గంలో యూజీడీ పనులను పూర్తి చేసిన కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్షయ తృతీయ సందర్భంగా ఆఫర్లను ప్రకటించిన మలబార్



అమీర్ పేట,మేజర్ న్యూస్:బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్,అక్షయ తృతీయ పర్వదినం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న పండుగ ఆఫర్లను సగర్వంగా ప్రకటించింది. ఈ శుభసందర్భాన్ని మరింత చిరస్మరణీయంగా వ నా ంచ డా ని కి విలువ,నమ్మకం మరియు శ్రేష్టతను అందించే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న మలబార్,తమ కస్టమర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన డీల్స్ అందిస్తోంది. అక్షయ తృతీయ వేడుకల్లో భాగంగా, బంగారు ఆభరణాల తరుగు చార్జీల పై 25 శాతం వరకు తగ్గింపు,ప్రీషియస్ స్టోన్స్ అండ్ అన్ కట్ డైమండ్స్ ఆభరణాల తరుగు చార్జీల పై ఫ్లాట్ 25 శాతం తగ్గింపు మరియు వజ్రాల విలువపై 25శాతం వరకు తగ్గింపు అందిస్తోంది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ (షరతులు వర్తిస్తాయి)ఎంతో విలువైన వృత్తి నైపుణ్యం మేళవించిన ఆభరణాలలో వినియోగదారులు పెట్టుబడి పెట్టడానికి, ఈ పండుగ ఆఫర్లు అసాధారణమైన అవకాశాలను కల్పిస్తున్నాయి. అక్షయ తృతీయ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ 'డివైన్' అనే ప్రత్యేకమైన బ్రాండ్ కింద 'తన్విక' అనే కొత్త ఆభరణాల సేకరణను ఆవిష్కరించింది భక్తి స్ఫూర్తిని జరుపుకునే డిజైన్లతో ఈ ఆభరణాలు రూపొందించబడ్డాయి. దైవత్వం నుండి ప్రేరణ పొంది, నిష్కళంకమైన హస్తకళ ద్వారా జీవం పోసుకున్న ఈ ఆభరణాలు సేకరణలు అద్భుతమైన కొత్త డిజైన్లను అందిస్తున్నాయి, ప్రతి ఆభరణం కాలాతీత సంప్రదాయాలు మరియు ఈ పండుగ కాలం యొక్క సమృద్ధిని ప్రతిబింబిస్తుంది.

## జిల్లా స్థాయిలో శిక్షణ ఇచ్చేందుకు సబ్జెక్టు రిసోర్స్ పర్సన్ల ఏంపికకు దరఖాస్తుల స్వీకరణ–డి.ఈ.ఓ. ఆర్. రోహిణి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక,ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు, మండల,జిల్లా స్థాయిలో శిక్షణ ఇవ్వడానికి సబ్జెక్టు రిసోర్స్ పర్సన్ల ఏంపికకు శ్రీకారంచుట్టిందని,ఈ ఏంపికకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రక్రియను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఒక కమిటీద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులనుంచి నిర్వహించ బడుతున్నందన్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్,సమగ్ర శిక్షా అభియాన్ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఈ.వెంకట నర్సింహారెడ్డి ఈనెల 24వ తేదిన తగిన ఉత్తర్వులను జారీచేశారని ఆమె చెప్పారు. ఈ ఏంపిక ప్రక్రియను పారదర్శకంగా, నాణ్యతతో,సమర్థులైన వారిని ఏంపికచేసేవిధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. దరఖాస్తుల స్వీకరణ,పరిశీలన,ఏంపిక ప్రక్రియ,ఏప్రిల్,30వ తేది నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం తెలియజేసిందన్నారు. దీనికి సంబంధించిన ప్రొసిడింగ్ దరఖాస్తు ఫారం తమ వెబ్‌సైడ్ నందు పొందుపరచడం జరిగిందని, ఆసక్తిగల హైదరాబాద్ జిల్లా ఉపాధ్యాయులు,జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో దరఖాస్తులను ఈనెల 23వ తేదినుంచి 28వ తేదిలోగా దరఖాస్తులను సమర్పించాలని ఆమె కోరారు.

సూర్య
www.suryaa.com



# భూభారతి చట్టంపై అవగాహన

**- హయత్ నగర్‌లో అవగాహన కార్యక్రమం**

**- పాల్గొన్న కలెక్టర్, అధికారులు, ప్రజాప్రతినిధులు**






హయత్ నగర్, మేజర్ న్యూస్: భూభారతి చట్టంపై రైతులు, ప్రజలు అవగాహన కలిగి ఉండాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. బుధవారం హయత్ నగర్ ఎంపీడీవో ఆఫీస్‌లో భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ అదనపు కలెక్టర్, ఆర్డీవో అనంతరెడ్డి, ఎమ్మార్వో జానకి, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి కొత్త రెవెన్యూ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం భూభారతి చట్టంలోని వినియోగాలను వివరించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సామల కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ధరణితో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు వచ్చిన ప్రజాప్రభుత్వం భూభారతిని తీసుకువచ్చి రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుందని అన్నారు. అన్నదాతల సమస్యలను పరిష్కరించే విధంగా చట్టాన్ని తీసుకువచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి మాట్లాడుతూ హయత్ నగర్‌లోని 2551 సర్వే నెంబర్‌లో రైతులు దున్నుకునే వెసులుబాటు కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. కప్పల చెరువు, బాతుల చెరువు రాచకాల్వ కబ్జాకు గురవుతుందని, చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ 207 సర్వే నెంబర్ హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనుక ఉన్న స్థలాలను గత ప్రభుత్వంలో 59 జీవో కింద గత ఎమ్మార్వో ఆధ్వర్యంలో కబ్జాకు గురయ్యాయని సర్వే చేసి, చర్యలు చేపట్టాలని కోరారు. వీరన్నగుట్టలోని హెచ్‌ఎండీఏకు ఇచ్చిన 10 ఎకరాల స్థలంలో పనులు చేపడతలేరని, వెంటనే పనులు మొదలు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడి మానవత్వానికి మచ్చ

▶▶ దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలి

▶▶ బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి



వనస్థలిపురం, మేజర్‌న్యూస్: జమ్మూకాశ్మీర్‌లో జరిగిన ఉగ్ర దాడి మానవత్వానికి మచ్చ అని, ఈ దాడులు దేశ శాంతి బధ్రతలను భంగపరిచే హేయమైన చర్య అని బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అమాయకపు పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు చేసిన ఈ చర్య మానవత్వానికి మచ్చ అని, కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉగ్ర దాడిని నిరసిస్తు బుధవారం ఎల్బీనగర్ చౌరస్తాలో వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. గాయపడిన వారికి తక్షణం సహాయం అందించాలని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అద్యక్షులు సామ రంగారెడ్డి, కార్పోరేటర్‌లు నర్సింహ్మారెడ్డి, వంగా మధు, పవన్, నవజీవన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, నాయకులు కళ్లెం రవీందర్‌రెడ్డి,బండారి భాస్కర్, నందికొండ గీతారెడ్డి పాల్గొన్నారు.

## యుజీడీ' నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి : కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అండర్ గ్రౌండ్ డ్రైనేజీ(యుజీడీ) నిర్మాణ పనుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివి జన్ పరిధిలోని ఉప్పరిగూడ సంజయ్ గాంధీ నగర్ లో అధికారులతో కలిసి పర్యటించా రు. ఈ సందర్భంగా ఆయన కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. తమ బస్తీలో యుజీడీ నిర్మాణం చేప ట్టాలని కోరారు. దీనికి స్పందించిన కార్పొరే టర్ మాట్లాడుతూ...స్థానికులు వినతి మేర కు తప్పకుండా ఈ సమస్యను పరిష్కరిస్తా నని హామీనిచ్చారు. వెంటనే ప్రపోజల్స్ సిద్ధం చేయాలని కార్పొరేటర్, సంబంధిత అధికారు లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్,జలమండలి మేనేజర్ తేజస్విని, వర్క్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్, కాం గ్రెస్ నాయకులు బాబు,ఉమేష్ సింగ్, కిషోర్, అరుణ్,మధు గౌడ్, అబ్దుల్ మాజీద్, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిలో మృతి చెందిన వారికీ ఆకుల సతీష్ బృందం ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : జమ్మూ కాశ్మీర్ లోని పహల్గావ్ ప్రాంతంలో హిందూ టూరిస్టులను పేరు ఐడి కార్డు చూసి కాల్చి చంపడంపై చూస్తేనే పాకిస్తాన్ ఉగ్రవాదులకు జమ్ము కాశ్మీర్ కన్నా హిందువుల కసి, కోపం తెలుస్తుందని, టెర్రరిస్టుల కాల్చివేతలో దాదాపు 30 మంది మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కాల్పుల్లో గాయపడిన టూరిస్టులు తక్షణమే కోలుకోవాలని ప్రార్థిస్తూ మృతుల ఆత్మలకి శాంతి చేకూరాలని నిజాంపేట్ హనుమాన్ టెంపుల్ వద్ద ఆకుల సతీష్ బృందం ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ లష్కరా తోయిబా సంస్థ జమ్మూ కాశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత గత తొమ్మిది సంవత్సరాల్లో ఎలాంటి ఉగ్రవాదుల ఆటంకాలు లేకుండా శాంతియుతంగా ఉందన్నారు. దేశంలో ఉన్న కుహనా సెక్యులర్లు ఉగ్రవాదుల పట్ల మెతక వైఖరి వీడి, ఉగ్రవాదుల దుశ్చర్యలపై గలమెత్తాలని, ఉగ్రవాదులు పేరు మతం అడిగి చంపుతున్నారంటే ఉగ్రవాదం హిందుత్వంపై యుద్ధం ప్రకటించడంపై కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, సుధాకర్ రెడ్డి, చందు, జగదీశ్వర్, ఎల్ల స్వామి, ముఖేష్, కావూరి వినయ్, నవీన, సుధాకర్, కృష్ణారావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27న వైదేహినగర్‌లో మెగా రక్త దాన శిబిరం

**ఏసిపికి ఆహ్వాన పత్రిక అందజేసిన చేపూరి శంకర్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:మదర్ తెరిస్సా ఛారిటబుల్ సొసైటీ 16వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 27వ తేదీన వైదేహినగర్‌లో మెగా రక్త దాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సామాజిక కార్యకర్త, మదర్ తెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ తెలిపారు. ఈ మేరకు రక్త దాన శిబిరానికి గౌరవ అతిథిగా హాజరు కావాలని కోరుతు వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.

## ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

**ఉస్మానియా గోల్డ్ మెడలిస్ట్ డాక్టర నరేష్ వేడుకోలు**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్:ఆసుపత్రి నిర్వహణలో అవకతవకలకు పాల్పడడమే కాకుండా తనను మానసికంగా వేదింపులకు గురి చేస్తున్నారని ఉస్మానియా గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు. తనను, తన కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ఆయన కోరారు. వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివేకానంద కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పలు విషయాలను వివరించారు. పలు ప్రధాన ఆసుపత్రులలో పని చేసిన అనంతరం విజయశ్రీ కాలనీ వద్ద సహారా ఆసుపత్రి ఏర్పాటు చేసుకొని తన వైద్య వృత్తిని కొనసాగిస్తున్నానని, ఈ క్రమంలో ఆగిర్ కార్తీక్, ప్రశాంత్, క్రాంతి, ఉదయ్ లు ఒక ఆసుపత్రి కావాలని తనను సంప్రదించి ఎల్బీనగర్‌లోని ఆరెంజ్ ఆసుపత్రిని తీసుకుంటున్నామని, అందుకు మీ సహకారం కావాలని కోరడంతో అందులో తన వంతుగా 6 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టానన్నారు. విక్రమ్, కార్తీక్‌లు ఆసుపత్రి లావాదేవీలు చూసుకునే వారని, అయితే వీరిద్దరు లావాదేవీల్లో అక్రమాలకు పాల్పడినట్లు గ్రహించానని, అదే సమయంలో మా తండ్రి మృతి చెందడంతో పాటు ఇతర కారణాల వల్ల సంవత్సర కాలంగా ఆసుపత్రికి వెళ్లకపోవడంతో తప్పుడు లెక్కలు చూపించారని ప్రశ్నిస్తే పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని ఆరోపరించారు. చర్చల పేరుతో వచ్చి నన్ను నాభార్యను బలవంంగా ఒత్తిడి చేసి మూడున్నర కోట్లకు సంబందించిన చెక్కులను తీసుకున్నారని ఆయన వాపోయాడు. యూత్ కాంగ్రెస్ నాయకుడు మిట్టపల్లి వెంకటేష్ అండతో మా ఇంట్లో చొరబి నా భార్య పేరు మీద ఉన్న చెక్కులు కావాలని తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని, తద్వారా మా కుటుంబాన్ని మానసికంగా చిత్ర హింసలకు గురి చేస్తున్నారని నరేష్ విలపించారు. ఉదయ్ ఆరెంజ్ ఆసుపత్రి పాత యజమాని పేరుపై కుడా బ్యాంక్ రుణాలు తీతసుకుంటే విషయం తెలుసుకున్న యజమాని అతనిపై కేసు కూడా పెట్టారని తెలిపారు. అంతేకాకుండా ఈనెల 21న సోమవారం వివేకానందనగర్ కాలనీలోని మా అత్త గారి ప్లాటు గేటు తాళం పగుల గొట్టి జెసిబితో చదును చేసి కబ్జా చేయాలని చూశారని తెలిపారు. విష యం తెలుసుకున్న నేను ఆక్కడికి వెళ్లి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు పారిపోయారని చెప్పారు. ఈ విషయంపై పూర్తి ఆధారాలతో పోలీసులకు ఫిర్యాదు చేస్తానని తనకు న్యాయం చేయాలని కోరారు. నాకు ప్రాణహాని ఉందని, ఏదైనా జరిగితే సంబందిత వ్యక్తులే కారకులవుతరన్నారు. నన్ను నా కుటుంబాన్ని ఇబ్బం దులకు గురి చేస్తున్న సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన విజ్ఞప్తి చేశారు.

## మీనాక్షమ్మ ఆలయంలో వైభవంగా కుంభాభిషేకం, కలశ ప్రతిష్ఠ -ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద్



కొంపల్లి, మేజర్‌న్యూస్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 చింతల్ డివిజన్ పరిధిలోని రోడమేస్త్రీ నగర్‌లో వెలిసిన శ్రీ మధుర మీనాక్షమ్మ దేవస్థానం పునరుద్ధరణ కార్యక్రమం, కుంభాభిషేకం, కలశ ప్రతిష్ఠ ఉత్సవాలు బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మన్నే రాజు, పరుష శ్రీనివాస్ యాదవ్, నాగరాజ్ యాదవ్, కె.పి.వెంకటేష్ గౌడ్, శేఖర్ రావు, ఆకుల ప్రభాకర్, గడ్డం రాజు, కృష్ణ, అంజి, మాసస్వామి, లింగం, డీజీఆర్, కృష్ణ, తంగవేలు, చంద్ర, శ్రీకాంత్, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి దేవాలయ వార్షికోత్సవం





సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ మధురా నగర్ కాలనీలోని బంగారు మైసమ్మ అమ్మవారి దేవాలయం 9వ వార్షికోత్సవం అత్యంత ఘనంగా జరిగాయి. ఉదయం 4 గంటలకు అమ్మవారికి అభిషేకం పంచ హారతులు చండి హోమం నిర్వహించిన అనంతరం అమ్మవారి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ చైర్మన్ గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద రావు, మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ ఇంచార్జి ఆదం సంతోష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు సందీప్, కార్పొరేటర్‌లు శ్యామల హేమ, కంది శైలజ, బీజేపీ నాయకులు మేకల సారంగపాణి, టిడిపి నాయకులు వల్లారపు శ్రీనివాస్, ఎం.ఎన్. శ్రీనివాస్, మల్లికార్జున్ గౌడ్, నరేందర్‌లు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాల్ రెడ్డి, ప్రకాష్, ధనశేఖర్, శ్రీకాంత్ రెడ్డి, శైలందర్, మహేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే నా మొదటి కర్తవ్యం

**-బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద్**



కొంపల్లి, మేజర్‌న్యూస్ః ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే తన మొదటి కర్తవ్యం అని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. బుధవారం పేట్‌బషీరాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో ప్రతీ రోజూ మాదిరిగా ప్రజలను ఎమ్మెల్యే నేరుగా కలిసి వారి నుంచి సమస్యలు స్వీకరించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, విజ్ఞప్తులను ఎమ్మెల్యేకి విన్నవించారు. ఎమ్మెల్యే స్పందించి వారి సమస్యలపై సమీక్షించి వాటి పరిష్కారానికి తగిన సూచనలు, ఆదేశాలు అధికారులకు ఇచ్చారు. అదేవిధంగా పలువురు స్థానికులు వివిధ శుభ కార్యక్రమాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానాలు అందజేశారు.



కాప్రా, మేజర్ న్యూస్: ఇంటర్ ఫలితా లలో ఈసీఐఎల్ నారాయణ కళాశాల విద్యార్థు లు సత్తా చాటారు. మంగళవారం వెలువడిన ఫలితాల్లో ఈసీఐఎల్ నారాయణ కళాశాల విద్యార్థులు బి వర్షిని, షేక్ సమియున్ ఎంపీసీ మొదటి సంవత్సరం 468/470 మార్కులు సాధించారు. అలాగే ఎంపీసీ ద్వితీయ సం. వత్సరంలో పొలముల పల్లవి 994/1000 మార్కులు సాధించి సత్తా చాటారు. ప్రతిభచూపిన విద్యార్థులను నారాయణ కళాశాల ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ వేణు కుమార్ రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

## డాక్టర్ సంగీతకు విలియం షేక్స్పియర్ ఎక్సలెన్స్అవార్డు ప్రదానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విలియం షేక్స్పియర్ రచనలు ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా చదువుతారని, విశ్లేషిస్తారని ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ మాజీ అధిపతి ప్రొఫెసర్ ఏ కరుణాకర్ అన్నారు. బుధవారం ప్రపంచ ఆంగ్లభాష దినోత్సవ మరియు విలియం షేక్స్పియర్ జయంతిని పురస్కరించుకొని కింగ్ కోఠి లోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ మరియు పీజీ కళాశాల ఆడిటోరియంలో వికాస భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. షేక్స్పియర్ ఒక ఆంగ్ల నాటక రచయిత, కవి మరియు నటుడు అతను ఆంగ్ల భాషలో గొప్ప రచయితగా మరియు ప్రపంచంలోని ప్రముఖ నాటక రచయితగా విస్తృతంగా పరి గణించబడ్డాడని అన్నారు.

వికాస భారతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ కె రామ్ గోపాల్ రెడ్డి గత 25 సంవత్సరాలుగా ప్రజా సంక్షేమం కొరకు నిరంతరంగా ఉచిత సేవలందిస్తున్న కార్యక్రమాలను వివరించారు.

ఈ సందర్భంగా ప్రముఖ విద్యావేత్త మరియు గత 25 సంవత్సరాలుగా ఆంగ్లభాషలో కళాశాల ఆంగ్లభాషాధిపతిగా, సాహితివేత్తగా సేవలందిస్తున్న డాక్టర్ ఎం సంగీతను ఈ ఏడాది విలియం షేక్స్పియర్ ఎక్సెలెన్సీ అవార్డు 2025 ను ముఖ్య అతిథి శాలువా, జ్ఞాపిక, పూలమాల మరియు ప్రశంసాపత్రంతో ఘనంగా సన్మానించి అవార్డును ప్రధానం. ఈ సందర్భంగా తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, కళాశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ ఆందోని సాగయ్య రాజా, జి నవీన్ కుమార్, డాక్టర్ అనగా జాయిన్, శ్రీమతి శ్రీ పర్ల దాస్, డాక్టర్ సింధు వర్కు,ఫాదర్ మారేటి తదితరులు పాల్గొని ప్రసంగించి డాక్టర్ సంగీతకు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీకూచిపూడి డ్యాన్స్ అకడమీ 30 వ వార్షికోత్సవం




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః శ్రీకూచిపూడి డ్యాన్స్ అకాడమీ 30 వ వార్షికోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. డా.విమల నీలం(సంస్థ వ్యవస్థాపకురాలు, డైరెక్టర్ )ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై బాలలను అభినందించారు. బాలలు ప్రదర్శించిన నృత్యాంశాలు విశేషంగా సమ్మోహపనరిచాయి.

## పహాల్గమ్ ఉగ్ర దాడి హేయనీయం – పిరికి పంద చర్య

**బిసి జన చైతన్య వేదిక అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః జమ్మూ కాశ్మీర్ పహాల్గమ్ లో జరిగిన ఉగ్రదాడి అత్యంత హేయనీయం, బాధాకరం అని ప్రజా పార్టీ అధ్యక్షుడు, బిసి జన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర దాసరి అజయ్ కుమార్‌యాదవ్ ఖండించారు. కాల్పుల్లో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని, మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిసున్నట్లు ఆయన తెలిపారు. మన దేశాన్ని విచ్చిన్నం చేయాలనే దుష్టశక్తులకి మన జవాన్లు తగిన గుణపాఠం చెప్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. పర్యాటకులపై జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడి నీచమైన పనిక మాలిన చర్య అని, ఇటువంటి చవకబారు దుశ్చర్యలకు సరైన చికిత్స అవసరం అని, ఘటనకు బాధ్యులైన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా డాక్టర్ అజయ్‌కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు.

## ఎన్జీఓస్‌కాలనీలో గద్దె విజయ్ నేత ఆధ్వర్యంలో మూడో చలివేంద్రం ప్రారంభం




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసామాజిక కార్యకర్త, తెలుగదేశం పార్టీ నాయకులు గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీఓస్‌కాలనీలో బుధవారం మూడో చలివేంద్రం ప్రారంభమయింది. కూలింగ్ రిఫ్రిజిరేటర్ వాటర్‌ను ప్రజల కోసం ముత్తూస్ జార్జ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ జి.యం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా మజ్జిగతో ప్రారంభించారు. కార్యక్రమలో డిజియం రాజగోపాల్, మేనేజర్ భవ్యలు పాల్గొనగా గత 18 సంవత్సరాలుగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలకు వాటర్ వర్క్స్ వారు ఎంతో సహకారం అందించడం పట్ల గద్దె విజయ్‌నేత వారికి కృతజ్ఞతలు తెలుపుతు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు పంపన వెంకటేశ్వర్‌రావు, వివివి సత్యనారాయణ, వెంకటేశ్వర్‌రావు, దశరథ్‌నేత, అశోక్, వేణు, శ్రీనివాస్, మనీష్, ఉదయ్‌రెడ్డి, ఆర్టీసి సూపర్ వైజర్ నిరంజన్, వాటర్ వర్క్స్ సూపర్ వైజర్ అనిల్ లు పాల్గొన్నారు.

# ఘనంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి వివాహ వార్షికోత్సవం

**- వాత్సల్య సింధులో.. అన్నదానం - ప్రభుత్వ ఆసుపత్రిలో ..పండ్లు పంపిణీ**



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వివాహ వార్షికోత్సవాన్ని బుధవారం బీఆర్ఎస్ నాయ కులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా బీఆర్ఎస్ నాయకులు మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దంపతులకు వివాహ వార్షికో త్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని ఉప్పరిగూడ- సంజ య్ నగర్ కాలనీలో గల వాత్సల్య సింధు ఆశ్రమంలో మౌలాలి డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వంశీ ముదిరాజ్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్న దానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహ్మద్ ఉస్మాన్,ఇబ్రహీం, మండలి చిన్నాయాదవ్, శ్రీనివాస్ గౌడ్, నాగరాజు గౌడ్,మారుతీ ప్రసా ద్, చక్రం, పరమేష్, అన్నమ్మ, లలిత, విజయ, అనురాధరెడ్డి,జై శ్రీరాం, సాయి తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో పండ్లు పంపిణీ



మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు, ఆయన మ్యారేజ్ డే శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వెంకన్న, సయ్యద్ ఖలీల్, రాముయాదవ్, నర్సింగ్ రావు, నీలం సతీష్, శ్రీనివాస్ గౌడ్, ఉపేందర్,బాబు పటేల్, రామచర్ల నర్సింగ్, జనార్ధన్, సిద్ధి రాములు, సైదులు, నవనీత, వేణు యాదవ్, విటల్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు, వయో వృద్ధులకు ఉపకరణాలు పంపిణీకి దరఖాస్తుల స్వీకరణ



కాప్రా,మేజర్ న్యూస్: వికలాంగులు, వయో వృద్ధుల రోజు వారి జీవన విధానంలో దిన చర్యకు కావాల్సిన ఉప కరణాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. అవి ఆర్థిక అంశాలతో ముడిపడి ఉండటం చేత సదరు వ్యక్తులు దాతలు వైపు ఎదురు చూస్తున్న పరిస్థితి ఉంది. అటువంటి వారి సమస్యలను ప్రత్యక్షంగా గుర్తించిన వెన్నెల ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుంకర నరేష్ వారికి కావాల్సిన మూడు చక్రాల సైకిళ్ళు, వినికిడి యంత్రాలు, చంక కర్రలు, చేతి కర్రలు ఉచితంగా అర్హులకు పంపిణి చేయడానికి ముందుకు వచ్చారు. ఉపకరణాలు పొందడానికి అర్హులు స్వచ్ఛందంగా కానీ, తెలిసిన వారి ద్వారా కాని సెల్ నెంబర్ : 7710 678 678 ఫోన్ చేస్తే వారి అర్హతను పరిశీలించి అంద చేయడం జరుగుతుందని సుంకర నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పర్యావరణ హిత భవిత దిశగా జెఎస్‌పి హ్యూండాయ్ ..

**- 35 ఔరా సిఎన్‌జి వాహనాల డెలివరీ - సూర్య ట్రావెల్స్ అండ్ లాజిస్టిక్స్ ద్వారా కార్పొరేట్ రంగానికి సిఎన్‌జి వాహనాలు**




హైదరాబాద్, మేజర్ న్యూస్ : పర్యావరణ హిత భవిత దిశగా జెఎస్‌పి హ్యూండాయ్, సూర్య ట్రావెల్స్ అండ్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ తో భాగస్వామ్యాన్ని ఏర్పరచుకుంది. ఇందులో భాగంగా కార్పొరేట్ రంగానికి సిఎన్‌జి ఆధారిత హ్యూండాయ్ ఔరా వాహనాలను జూబ్లీహిల్స్‌లోని జెఎస్‌పి హ్యూండాయ్ లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో 35 హ్యూండాయ్ ఔరా సిఎన్‌జి వాహనాల పత్రాలు, తాళాలు హ్యూండాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ దక్షిణ భారత జోనల్ బిజినెస్ హెడ్ కృపాశంకర్ మిశ్రా, సౌత్ జోనల్ కోఆర్డినేటర్ యంగ్వ్హాన్ యూన్, రీజినల్ సేల్స్ హెడ్ జి. రామ్ కుమార్లు జెఎస్‌పి హ్యూండాయ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రుధ్వీరెడ్డి సమక్షంలో సూర్య ట్రావెల్స్ ఎండీ శ్రీనివాస్ మూర్తికి అందజేశారు.

ఈ సందర్భంగా హ్యూండాయ్ రీజినల్ మేనేజర్ శ్రీ రామ్ మాట్లాడుతూ సిఎన్‌జి వాహనాలు ఇంధన పొదుపుతో పాటు తక్కువ కాలుష్యాన్ని కలిగించే విధంగా ఉంటాయి. భవిష్యత్తు తరాల కోసం శుభ్రమైన వాతావరణాన్ని సృష్టించడమే మా లక్ష్యం." అన్నారు. జెఎస్‌పి హ్యూండాయ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రుధ్వీరెడ్డి మాట్లాడుతూ "సస్టైనబుల్ ట్రాన్స్పోర్ట్ (స్థిరమైన రవాణా) భవిష్యత్తుకు మార్గం. కార్పొరేట్ లాజిస్టిక్స్ రంగాలకు సిఎన్‌జి వాహనాలు అందించడం ద్వారా, తక్కువ వ్యయంతో, పర్యావరణ హిత పరిష్కారాన్ని అందిస్తున్నాం. ఇది ప్రారంభం మాత్రమే త్వరలోనే దక్షిణాదిలో సుమారు 200 వందల సిఎన్‌జి ఔరా వాహనాలను డెలివరీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని తెలిపారు. సూర్య ట్రావెల్స్ ఎండీ శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ "కార్పొరేట్ రంగం స్థిరమైన రవాణా పట్ల ఆసక్తి చూపడం ఆనందకరం. సిఎన్‌జి వాహనాలు కాలుష్యం తగ్గించడంలో ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని నిర్మించడంలో సహకరిస్తాయి" అని వివరించారు.




## 27న జరిగే వరంగల్ సభను విజయవంతం చేద్దాం

**ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ : భారస పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 27 వ తేదీన వరంగల్ నందు నిర్వహించే వేడుకల్లో భాగంగా ఎల్.బి.నగర్ నియోజకవర్గ చంపాపేట డివిజన్ లో జెండా పండుగ కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. జెండా పండుగ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి డివిజన్ పరిధిలోని చంపాపేట గాంధీ విగ్రహం ,కర్మన్ ఘాట్ వై.ఎస్.ఆర్.విగ్రహం, బైరామల్ గూడ లో నిర్వహించిన జెండా పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ నందు జరిగే సభను మన నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు,డివిజన్ తాజా మాజీ అధ్యక్షులు,ఉద్యమకారులు,పలు విభాగాల కమిటీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు,మహిళలు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు, యువత పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో వేగా జ్యువెలర్స్ దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద అక్షయ తృతీయ ఫెస్టివల్



జూబ్లిహిల్స్ , మేజర్ న్యూస్ : అక్షయ తృతీయ ను పురస్కరించుకొని జూబ్లీ హిల్స్ లోని వేగా జువెలర్స్ లో మోడల్స్ తో అక్షయ తృతీయ ప్రత్యేక ఆభరణాల కలెక్షన్ ను ప్రదర్శన చేపట్టారు. వేగా జువెలర్స్, జూబ్లీ హిల్స్, దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద జ్యువెలరీ ఫెస్టివల్‌ని నిర్వహించడం ద్వారా జ్యూయలరీ షాపింగ్‌లో గొప్పతనాన్ని మరియు విలువను పునర్నిర్వచించటానికి సిద్ధంగా ఉంది. బంగారం, డైమండ్ మరియు పోల్కీ ఆభరణాలలో అపూర్వమైన ఆఫర్‌లతో, వేగా జ్యువెలర్స్ ఈ అక్షయ తృతీయను తన కస్టమర్‌లకు శుభప్రదంగా మారుస్తోంది అని నో వేస్టేజ్, నో మేకింగ్ చార్జెస్, బంగారం కు మాత్రమే చెల్లింపు తో ఈ వారం పాటు ఇస్తున్నట్టు వేగ జువెలెర్స్ మేనేజ్మెంట్ తెలిపారు.బంగారు ఆభరణాలు: 24%నీ% పై స్వచ్ఛమైన బంగారం ధరను మాత్రమే చెల్లించండి. సున్నా వ్యర్థం ఎ జీరో మేకింగ్ ఛార్జీలు వజ్రాభరణాలు: క్యారెట్‌కు ఫ్లాట్ ?47,999/-, అన్ని వజ్రాభరణాలపై జీరో వేస్ట్.పోల్కీ ఆభరణాలు:జీరో మేకింగ్ ఛార్జీలు ఎ సున్నా వ్యర్థం జీవితకాలంలో ఒకసారి మాత్రమే అందించే ఈ ఆఫర్‌లు పరిమిత కాలానికి మాత్రమే అందుబాటులో ఉంటాయి. వేగా జ్యువెలర్స్ నిర్వహణ ఎల్లప్పుడూ నమ్మకం, చక్కదనం, అసాధారణమైన నైపుణ్యానికి పర్యాయపదంగా ఉంటుంది. ఈ అక్షయ తృతీయ, వారు కస్టమర్ డిలైట్, పండుగ వేడుకలలో కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వేగా జువెలర్స్, జూబ్లీ హిల్స్‌ని సందర్శించండి.

## చలో పిఠాపురానికి సిద్ధంగా ఉండాలి ..

**నేషనల్ అంబేద్కర్ సేన నేతల పిలుపు**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పిఠాపురం నియోజకవర్గంలోని మల్లం గ్రామ దళితులను అకారణంగా బహిష్కరించిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని నేషనల్ అంబేద్కర్ సేన జాతీయ అధ్యక్షుడు మన్నే శ్రీధర్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తాలూకా రాజేష్, జై భీమ్సేన వ్యవస్థాపక అధ్యక్షుడు పి బలవంతరావు, అంబేద్కర్ సేన ఉపాధ్యక్షుడు గోకుల్ కళ్యాణ్, ప్రధాన కార్యదర్శి శాస్త్రి ప్రవీణ్ లతో కలిసి ఆయన మాట్లాడారు. ఉపముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఇటువంటి ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. పైగా దళిత హెూం మంత్రి ఉన్న రాష్ట్రంలో దళితులను గ్రామ బహిష్కరణ జరగడం కూడా ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాల్లో దళితులపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దళితులను ఓటు బ్యాంకాక్ చూస్తున్న ఈ ప్రభుత్వాలకు తాము బుద్ధి చెబుతామని అన్నారు. సంఘటన జరిగి నాలుగు రోజులైనా బాధ్యుల పై చర్యలు తీసుకోకపోవడం అనుమానాస్పదంగా ఉందని అన్నారు. బాధ్యులపై కూటమి ప్రభుత్వం తగు చర్యలు చేపట్టకుంటే ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. త్వరలో దళిత సంఘాలను కలుపుకొని చలో పిఠాపురానికి పిలుపునిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మలక్పేట మాల సంఘం అధ్యక్షుడు ముప్పిడి బల్వాన్, ఎమ్మార్పీఎస్ నాయకులు కమలాకర్, వేల్పుల రమేష్, సుదీర్ ,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు

## కీబోర్డ్ ప్లేయింగ్ లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన చిన్నారులును అభినందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీలో నివాసముంటున్న మేడిది లలిత కుమారి ..తన ఇద్దరు చిన్నారులు 8 సంవత్సరాల మేడిది లేషా ప్రజ్ఞ 5 సంవత్సరాల మేడిది అభిజ్ఞలతో కలిసి గిన్నిస్ బుక్ ఆఫ్ ది వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు బుధవారం తన క్యాంపు కార్యాలయంలో వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయసులో ఈ రికార్డు నెలకొల్పడం ..అది మన నియోజకవర్గానికి చెందిన పిల్లలు కావడం ఎంతో సంతోషకరమని అన్నారు.. 18 దేశాలకు చెందిన కీబోర్డ్ సంగీత కళాకారులు పాల్గొన్న కార్యక్రమంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఈ అరుదైన రికార్డు సాధించడం గొప్పతనమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. డిసెంబర్ 1, 2024న గిన్నిస్ బుక్ ఆఫ్ ది వరల్డ్ రికార్డ్స్ సృష్టించడానికి హెూలీ మ్యూజిక్స్ స్కూల్ విద్యార్థులతో కలిసి గంట వ్యవధిలో ఇంస్టాగ్రామ్ వేదిక వీడియోలు అప్లోడ్ చేయగా.. లండన్ లోని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అధినేత మిస్టర్ రీఛర్జ్ స్టన్నింగ్ సంగీత కళాకారులను విజేతలుగా ప్రకటించి డిసెంబర్ 9, 2024న లండన్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా వారిని అభినందించారు ..ఏప్రిల్ 14 2025 సోమవారం వారికి హైదరాబాదులోని మణికొండలో జరిగిన వేడుకల్లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధి ఆనంద్ రాజేంద్రన్ హెూలేల్ మ్యూజిక్స్ స్కూల్ వ్యవస్థాపకులు ఆగస్టెన్ దండంగి సర్టిఫికెట్లు పథకాలు అందించారు.

## అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలిబికార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :సీసీ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని జిహెచ్ఎంసి స్టార్టింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. ఎంపీ నిధులు 10 లక్షలతో అగ్రికల్చర్ కాలనీలో చేపడుతున్న సిసి రోడ్డు పనులను బుధవారం కాలనీ సంక్షేమ సంఘ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సుజాత నాయక్ మాట్లాడుతూ కాలనీలో మిగిలి ఉన్న పనులను త్వరలో నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. హస్తినాపురం డివిజన్ లో సమస్యలు ఎక్కడ ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కాలనీలో మంజూరైనటువంటి పనులన్నీ అతి త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి , బ్రహ్మారెడ్డి , విజయభాస్కర్ రెడ్డి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,రాజు నాయక్ ,సాయిరాం రెడ్డి ,శేఖర్ రెడ్డి ,కాలనీ సంక్షేమ సంఘం నాయకులు చంద్రమోహన్ రెడ్డి, జితేందర్ రెడ్డి, బొడ్డు శ్రీనివాస్, కరాటే రాము ,మధు ,అశుతోష్, మారుతి తదితరులు పాల్గొన్నారు.



చర్లపల్లి డివిజన్ పరిధిలోని వైష్ణవి ఎంక్లేవ్ థీమ్ పార్కులో జరుగుతున్న పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్

# ఎం ఈ సి ఫలితాలలో సత్తా చాటిన మాస్టర్ మైండ్స్

**- 987 మార్కులతో రాష్ట్ర ర్యాంక్ సాధించిన కౌశిక్ గౌడ్ - మొదటి, ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు**




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఇంటర్మీడియట్ ఎం ఇ సి విభాగంలో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ఈ ఏడాది కూడా సత్తా చాటారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది ద్వితీయ, మొదటి సంవత్సరం ఫలితాలలో తమ ఆధిక్యతను ప్రదర్శించారు. కామర్స్ విభాగంలో ప్రతి సంవత్సరం రాష్ట్రంలో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు అత్యధిక మార్కులను సాధిస్తున్నారు. ఈ ఏడాది ద్వితీయ సంవత్సర ఫలితాలలో 987 మార్కులతో గడ్డమీది కౌశిక్ గౌడ్ మొదటి స్థానంలో నిలిచారు. మొదటి సంవత్సర ఫలితాలలో కే గాయత్రి వర్ధిని, గౌరీష్, ఎమ్మెస్ ఎన్ ఎస్ వి సహిష్ణు లు 500 మార్కులకు గాను 495 సాధించారు. రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థులను మాస్టర్ మైండ్స్ అమీర్పేట్ జోన్ అడ్మిన్ ఇంచార్జ్ ఎస్ ఎం వలి, కళాశాల అకాడమిక్ ప్రిన్సిపల్ అశోక్ కుమార్ లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా ఎంఈసిలో రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన ఘనత మాస్టర్ మైండ్స్ కి దక్కుతుందన్నారు. ఎంఎస్సీ గ్రూపులో తమ కళాశాలకు సాటి లేదని మరోమారు నిరూపితమైందన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో కూడిన విద్యాబోధన వల్లే ఉత్తమ ఫలితాలు సాధించామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

## బద్రీనాథ్ ఆలయంవద్ద నిర్వహించే నిత్య అన్నదాన కార్యక్రమం బ్రోచర్‌ను

# ఆవిష్కరించిన ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బద్రీనాథ్ పుణ్య క్షేత్రంలోని సరస్వతి నది పుష్కరాలను పురస్కరించుకుని నిత్య అన్నదాన సత్రం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు యాద ఆశోక గుప్త,బిలకంటి రాజు, ప్రేమ్‌గాంధీతలో శ్రీద్వాదశ జ్యోతిర్లింగాల ఆర్యవైశ్య నిత్యాన్న సత్రం ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మే,15వ తేదినుంచి,26 వ తేదివరకు జరుగనున్న సరస్వతి నది పుష్కరాలకు విచ్చేసే భక్తుకలు అన్నదాన కార్యకమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈమేరకు బుధవారం ఉస్మాన్‌గంజ్‌లోని బాస్ కార్యాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం బ్రోచర్‌ను నిజామాబాద్ అర్బన్ బి.జె.పి. ఏమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ,బాస్ గుప్తా, అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ,ప్రధాన కార్యదర్శి ఎం.రాకేష్,కోశాధికారి సిఏ అనిల్‌నాయర్‌లుకల్సి లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏటా శబరిమలై అయ్యప్ప భక్తులకు అన్నదానం చేస్తుండడం,తల్లిదండ్రులులేని పిల్లలను చేరదేసి ఆశ్రమంలో నిలువనీడ కల్పించడం ఎంతో అభినందనీయమని బాస్ సంస్థను ఏమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఏమ్మెల్యే జమ్ము కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని



ఆయన తీవ్రంగా ఖండిస్తూ, ఇది పిరికిపందల చర్యఅని, ఒక వర్గాన్ని టార్గెట్‌చేసుకుని,అమాయకులను హతమార్చడం ఎంతో బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో బాస్ ప్రతినిధులు ఎన్. జగదీష్ గుప్తా,విజయ్‌భాస్కర్,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను మర్యాద పూర్వకంగా కలిసిన కార్పోరేటర్ రాగుల



వనస్థలిపురం,మేజర్ న్యూస్ః వనస్థలిపురం డివిజన్ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలలో నెలకొన్న పలు సమస్యలను వివరించి అభివృద్ధి పనుల కోసం తగు సహకారం అందించాలని కోరారు.

## హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం-డి.ఆర్.ఓ. వెంకటాచారి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భారత ప్రభుత్వం పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం సిబ్బంది ప్రజా ఫిర్యాదులు ,పెన్షన్ల మంత్రిత్వ శాఖ సహకారంతో, డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ,తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన "సమాచార హక్కు-గ్రామసభకోసం సామర్థ్య నిర్మాణంపై కేంద్రం" పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ, తెలంగాణ భాగస్వామ్యంతో హైదరాబాద్ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులకోసం నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి అయ్యింది. జిల్లా రెవెన్యూ అధికారి,నోడల్ ఆఫీసర్ జె. వెంకటాచారిగారు ముఖ్య అతిథిగా హాజరైన ఈ శిక్షణలో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం,గ్రామ సభ పాత్ర,ప్రజల భాగస్వామ్యంసమాచార హక్కు చట్టం,పారదర్శకత,వివిధ శాఖల సమన్వయం,మహిళా,శిశు-స్నేహ పూర్వక గ్రామపంచాయతీలు ,మహిళా సాధికారత, బాలల హక్కులు వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. బుధవారం మొదటి రోజున గ్రామ పంచాయతీ స్థాయిలో పారదర్శకత,సమాచార హక్కుచట్టం,గ్రామసభ ప్రాముఖ్యత,మహిళా గ్రామ సభలు,పంచాయతీ కార్యదర్శి పాత్రపై నిపుణులు చర్చించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన34 మంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించిన జిల్లా అధికారులను ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,సంస్థ డైరెక్టర్ డా. శశాంక్ గోయల్‌గారు అభినందించారు.

## ఇంటర్మీడియట్‌లో సత్తా చాటిన గురుగంట అక్షజ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియెట్ ఫలితాల్లో సీతాఫలమండికి చెందిన విద్యార్థి సత్తా చాటాడు. గోరుగంటు సుబ్రమణ్య శర్మ రేవతి దంపతుల కుమారుడు జి. అక్షజ్ సికింద్రాబాద్‌లోని శ్రీ ఆదర్శ్ జూనియర్ కాలేజీలో రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాలు ఎం.ఈ.సి.లో 931/1000 మార్కులు సాధించి "ఏ" గ్రేడ్‌లో ఉత్తీర్ణత సాధించాడు. ఈ సందర్భంగా శ్రీ ఆదర్శ్ జూనియర్ కాలేజీలో బుధవారం రోజున కాలేజీ యాజమాన్యం ప్రిన్సిపల్ తో సహా అక్షజ్‌ను సన్మానించారు. కుటుంబ సభ్యులు కూడా సంతోషం వ్యక్తం చేశారు.

## యువత స్వయం ఉపాదితో ఉన్నతులుగా ఎదగాలి

**బి.ఆర్.ఎస్ బిఎన్‌రెడ్డినగర్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః యువత స్వయం ఉపాదిని ఎంచుకోవడం ద్వారా సమాజంలో ఉన్నతులుగా ఎదగాలని బిఆర్ఎస్ పార్టీ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ఆకాంక్షించారు. డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలోని అభయాంనేయ స్వామి ఆలయం అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి నెలకొల్పిన ఎస్.ఆర్. చికెన్ షాప్ ను ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గాయత్రినగర్ ఫేస్ - 4 సంక్షేమ సంఘం అధ్యక్షులు మనోజ్, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు కృష్ణ, గాయత్రినగర్ ఫేస్ - 4 సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్రిల్లియర్ క్లినిక్ రెండవ వార్షికోత్సవ వేడుకలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్:చర్మ, జుట్టు మరియు దంత సంరక్షణ రంగంలో పేరుగాంచిన బ్రిల్లియర్ క్లినిక్ రెండవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకకు ప్రత్యేకతను తీసుకొచ్చింది క్లినిక్ వ్యవస్థాపకురాలు డాక్టర్ షేక్ అమ్రిన్ బాను పుట్టినరోజు కావడం తో ఒకేసారి ఈ రెండు సంబరాలు అనేక మంది సెలబ్రిటీల మధ్య నిర్వహించారు.బ్రిల్లియర్ క్లినిక్ తన ప్రారంభం నుండి అత్యుత్తమ ఆరోగ్య మరియు అందాల సేవలందించడంలో విశేష గుర్తింపు పొందిందనీ ఆమె తెలిపారు .బొటోక్స్, లేజర్ జుట్టు తొలగింపు, ఫేసియల్స్, చర్మ కఠినతరం చేయడం, ఆధునిక దంత చికిత్సలు వంటి పలు ఆధునిక చికిత్సలు క్లయింట్లకు అందుబాటులో ఉండే ధరలకే అందిస్తూ, విశ్వసనీయతను సంపాదించిందనీ ఆమే పేర్కొన్నారు.ఈ వేడుకకు సినీ రంగం నుంచి ప్రముఖులు తరలివచ్చారు. నటీమణులు పాయల్ రాజ్‌పుత్, ముమైత్ ఖాన్, గాయకుడు మరియు సంగీత దర్శకుడు రఘు కుంచే, రాపర్ రోల్ రిడా తదితరులు హాజరై వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ అమ్రిన్ బాను ఇలా అన్నారు."ఈ మైలురాయి ఎంతో ప్రత్యేకమైనదన్నారు. ఇది కేవలం ఒక ఆత్మవిశ్వాసాన్ని పునరుద్ధరించే ప్రయాణం కాదు, ఆరోగ్యసంబంధమైన అందాన్ని ప్రజలందరికీ చేరువ చేయాలనే లక్ష్యంతో సాగిన అనుభవయాత్ర. ఈ ప్రయాణంలో భాగమైన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలనీ అన్నారు.

## కాలేషా ఆధ్వర్యంలో ఘనంగా కేఎల్ఆర్ జన్మదిన వేడుకలు





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః మేడ్చల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బుదవారం జవహర్‌నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటి కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు టి కాలేషా ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. బాలాజీనగర్‌లోని ఆయన నివాసం వద్ద కేక్ కట్ చేసి పంచిపెట్టినారు. పేద మహిళలకు టీ షర్మిలతో కలిసి ఆయన నిత్యవసర సరుకులు, దుస్తులు అందజేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో షేక్ ముర్తుజా హైదర్, షేక్ అజ్మతుల్ హైదర్, నూరులైన్ , పాతిమా, సాధనబేగం, వృద్దులు, బస్తివాసులు తదితరులు పాల్గోన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

**బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటి దని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ్‌నగర్ కాలనీలో నివాసముంటున్న ప్రకాష్ పటేల్ కుమారుడు రోహిత్ పటేల్ అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందారు. అనంతరం ఆర్థిక ఇబ్బందల రీత్యా కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 60 వేల రూపాయలను మంజూరు చేయించారు. అట్టి మంజూరైన చె క్కును బుధవారం కార్పోరేటర్ లచ్చిరెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దినేష్ పటేల్, బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## జమ్మూ కాశ్మీర్ పర్యాటకులపై ఉగ్రదాడి అమానవీయ చర్య : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జమ్ము కాశ్మీర్ లో అనంత్ నాగ్ జిల్లాలోని పహాల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి అమానువీయ చర్య అని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ అమాయక ప్రజలను చంపడం అమానవీయ చర్య అని ఈ సంఘటన తనను చాలా బాధ కలిగించిందని అని అన్నారు. ఇటువంటి వారిని క్షమించకూడదని భారత దేశ ప్రతిష్ఠన దిగజార్చడానికి కొంతమంది ఉగ్రవాదులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వీరిని కఠినంగా శిక్షించాలని కోరారు.. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దేశ రక్షణ కోసం పోరాడుతున్న సైనికుల సేవకు తాము ఎప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు.

## యూపీఎస్సి ఫలితాల్లో ఆర్క్ రిఫ్లెక్షన్స్ అకాడమీ విజయ దుందుభి




హైదరాబాద్, మేజర్ న్యూస్: యుపిఎస్సి బుధవారం ప్రకటించిన సివిల్స్ సర్వీస్ ఫలితాల్లో అశోక్ నగర్ లోని లిఆర్క్ రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీలి 25 సర్వీసెస్ సాధించిందని అకాడమీ చైర్మన్ గుమ్మి రాంరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ పాకాల మధు సుధన్ రెడ్డి, అకాడమీ చీఫ్ మెంటార్, డైరెక్టర్ డా. గడియారం వివేకానంద పత్రికా సమావేశం లో తెలిపారు.
వంద లోపు 5 ర్యాంకులు సాధించగలగడం వీళ్లందరూ ఐఏఎస్ అయ్యే అవకాశం ఉండడం చాలా ఆనందాదనిస్తుందని గుమ్మ రాంరెడ్డి తెలిపారు. 2030 సం. నికి 100 మంది ఐఏఎస్ మరియు ఐపిఎస్ లను ఈ దేశానికి అందించడం అకాడమీ లక్ష్యంగా పెట్టుకుందని, ఈ క్రమంలో ఈ ఏడాది అత్యధికంగా 25 ర్యాంకులు సాధించడం సంతృప్తి నించిందని తెలిపారు.
తమ అకాడమీ నుంచి 15, 46, 62, 68, 99, 146,218, 232, 63, 346, 430, 455, 520, 591, 641, 667, 716, 739, 770, 798, 829, 904, 938, 944, 975 ర్యాంకులు సాధించి అఖిల భారత మరియు కేంద్రీయ సర్వీసులు పొందడం చాలా స్ఫూర్తినిచ్చిందని డైరెక్టర్ మధుసూదన్, డాక్టర్ వివేకానంద ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.
పత్రికా సమావేశంలో విజేతలు ప్రీతి (263 ర్యాంక్) సాయి భార్గవ (798 ర్యాంక్) కూడా పాల్గొని తమ ఈ విజయాన్ని అకాడమీ తోడ్పాటు గురించి వివదీకరించారు. విజేతలు తమ విజయాన్ని తల్లిదండ్రులు అకాడమీలో టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బందికి అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శారదా కాలేజీ విద్యార్థులు



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : ఇంటర్ ఫలితాల్లో ఎల్లారెడ్డిగూడ నాగార్జున నగర్ కాలనీ లోని శారదా మహిళా కళాశాల విద్యార్థినులు సత్తా చాటారు. ఇంటర్ సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో మంచి మార్కులు సాధించి తమ ప్రతిభను చూపారు. సీఈసీ గ్రూప్ లో భావన శర్మ, అమీనా బేగం లు 948 మార్కులు సాధించగా ఎంఈసీ గ్రూప్లో మత్వీన్ హైదర్ 923 మార్కులు, బైపీసీలో సబా 936 మార్కులు సాధించారు. బుధవారం కళాశాల కరెస్పాండెంట్, చైర్మన్ శ్రీదేవి విద్యార్థినులను మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. కళాశాలలో ఏఐతో సరికొత్తగా ఉన్నతవిద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భాస్కర్, అకడమిక్ డైరెక్టర్ పవన్, లెక్చరర్స్ మాధవి, అంజన, శ్రీవల్లి పాల్గొన్నారు.

## నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ నేషనల్ అవార్డ్సులో మెరిసిన అబ్దుల్లాపురమేట్ శ్రీ చైతన్య విద్యార్థులు



హైదరాబాద్, మేజర్ న్యూస్:స్థానిక అబ్దుల్లాపురమేట్ శ్రీ చైతన్య విద్యార్థులు నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ నేషనల్ అవార్డ్స్ లో ప్రతిభ కనబర్చారు కాస్మోస్ ఎనక్లేవ్ అనే ప్రాజెక్ట్ కు గాను జ్ఞానేశ్వర్ రెడ్డి (ఎనిమిదవ తరగతి), ముబ్బషిర్ , ఎండీ షిఫా ,జె.గౌతమ్ కుమార్, సాయి సన్నిద్ (ఏడవతరగతి),మరియు పూల విజయానంద్(ఆరవతరగతి) లు జాతీయ స్థాయి రెండవ బహుమతి గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డా . నాగరాజు మాట్లాడుతూ, శ్రీ చైతన్య అబ్దుల్లాపురమేట్ విద్యార్థులను అంతర్జాతీయ ప్రతిష్టాత్మక యూ.స్. ఏ. కి సంబందించిన నాసా అంతరిక్ష పరిశోధన సంస్థ నిర్వహించే నేషనల్ కాంటెస్ట్ లో సత్తా చాటడం అంత సులువుకాదని, శాస్త్రీయ పరిశోధన కోణంలో ఆలోచనలు వాటి ఆచరణలు ప్రోజెక్టుల రూపం లో రూపొందించడం వల్లనే సాధ్యం అవుతందని అదొక గొప్ప విషయం అని అన్నారు ఇలాంటి వాటిలో సత్తాచాటడం పాఠశాలకు గర్వకారణం ఈవిషయంలో విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం గొప్పదని,వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, విద్యార్థులను ప్రత్యేకంగా అభినదించారు,ఎలాంటి అవకాశం చాలా తక్కువ ఎన్నిక కాబడ్డ పాఠశాలలకే ఉంటుందని ఇలాంటి జాబితాలో ఉండడం గర్వకారం అని తెలియ జేశారు,ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిలుగా పాల్గొన్న ఏ.జి.ఎం. ఖాసీం అలీ , హై స్కూల్ కోర్డినేటర్ రమేష్ గార్లు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు సాంకేతిక విద్య అవసరమని ఇందులో విద్యార్థులు శిక్షణ పొందడం వల్ల భవిష్యత్తులో వారు శాస్రవేత్తలుగా ఎదిగే అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు, అలాగే ఇవి విద్యార్థులు ప్రతిభ చాటేలా ఉపకరిస్తాయని పాఠశాల దశనుంచే ఇవి చాల అవసరం అన్నారు పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియపరుస్తూ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈకారక్రమంలో డీన్ శ్రీకాంత్, బోధనా, బోధనేతర సిబ్బంది మరియు తల్లిదండ్రులు పాల్గొని అందరిని పిల్లల్ని అభినందించారు . ఇందులో భాగంగా శ్రీ చైతన్య స్కూల్స్ ఛైర్మెన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ గారు , డైరెక్టర్ శ్రీ విధ్యగారు, విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు ఎలాంటివి శ్రీ చైతన్యతోనే సాధ్యం అన్నారు.

## తగ్గుతున్న ఫెర్టిలిటీ రేటు సమాజంపై భారం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ :దేశవ్యాప్తంగా సంతానోత్పత్తి రేటు క్రమంగా తగ్గుముఖం పడుతున్న విషయం తాజా గణాంకాల ద్వారా వెల్లడైంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (2019%-%21) ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫెర్టిలిటీ రేటు 1.7గా, తెలంగాణలో 1.8గా నమోదైంది. ఇది జనాభా స్థిరంగా ఉండేందుకు అవసరమైన 2.1 రేటు కన్నా తక్కువగా ఉండటం ఆందోళనకు గురిచేస్తోంది. దేశవ్యాప్తంగా సగటు రేటు 2.0కి పడిపోవడం, రెండు తెలుగు రాష్ట్రాల్లో అంతకన్నా తక్కువగా ఉండటం విశేషంగా గమనించాల్సిన విషయం.నిపుణుల అభిప్రాయం ప్రకారం, దీర్ఘకాలంలో సంతానోత్పత్తి రేటు తగ్గడం వలన యువజన శక్తి మందగించి, వృద్ధుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉంది. ఇది ఆర్థిక వ్యవస్థపై, ఆరోగ్య రంగంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశముందని హెచ్చరిస్తున్నారు. సంతానోత్పత్తి రేటు తగ్గిపోవటానికి ఆధునిక జీవనశైలి, పెళ్లిళ్లు ఆలస్యంగా జరగడం, కెరీర్‌పై అధిక దృష్టి, నగర జీవితంలోని ఒత్తిడులు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల కొరత వంటి అంశాలు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. అంతేకాక, ప్లాస్టిక్ వినియోగం పెరగడం ద్వారా శరీరంలో హార్మోన్ల అసమతుల్యత కలుగుతోంది. ఫుడ్ ప్యాకేజింగ్‌లో ఉండే బీపీఏ, ఫైతలేట్స్ వంటి రసాయనాలు సంతానోత్పత్తిని దెబ్బతీస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు.ఇందులో భాగంగా, సంతాన సమస్యలపై భార్యాభర్తలు సరిసమానంగా బాధ్యత తీసుకోవాలని, మగవారిలోనూ వయస్సుతో పాటు ఫెర్టిలిటీ తగ్గుతుందని గుర్తుంచుకోవాలన్నారు. ఒత్తిడితో కూడిన ఉద్యోగాలు, వ్యసనాలు కూడా సంతానలేమికి దారితీస్తున్నాయని సూచిస్తున్నారు.పిల్లలను కలగాలనుకునే దంపతులు ముందుగానే ఫెర్టిలిటీ స్పెషలిస్టులను సంప్రదించడం వల్ల అనేక సమస్యలకు ముందస్తు పరిష్కారం సాధ్యమవుతుందని ఫెర్టి9 ఫెర్టిలిటీ సెంటర్ (ఎల్‌బీ నగర్) నిపుణులు డాక్టర్ శృతి మంత్రి తెలిపారు. సంతాన ఆరోగ్యం కేవలం వ్యక్తిగత అంశం కాక, సమాజ నిర్మాణంలో కీలక భాగమని ఆమె పేర్కొన్నారు.

## మతోన్మాదులను విడిచి పెట్టేది లేదు

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిని నిరసిస్తూ బీజేపీ రంగారెడ్డి (అర్బన్) జిల్లా అధ్యక్షులు వానిపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తా వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పహల్గామ్ లో పర్యాటకులపై ఉగ్రమూకలు చేసిన దాడులు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి. ఈ దాడిలో పలువురు మృతి చెందగా కొంతమంది పర్యాటకులు గాయాల పాలు కావడం తీవ్ర బాధాకరం. ఉగ్ర మూకల రూపంలో ఉన్న మత ఉన్మాదులు... ఇస్లామిక్ తీవ్రవాదులు జమ్మూ కాశ్మీర్ లో అస్థిరత సృష్టించి అభివృద్ధిని అడ్డుకోవడం కోసం పర్యాటకులపై ఉగ్రదాడులకు పాల్పడడం విచారకరం. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను.
ఈ ఘటనకు కారణమైన ఏ ఒక్కరిని నరేంద్ర మోదీ ప్రభుత్వం వదిలిపెట్టదు. ఈ మారణ హోమానికి సమాధానం చెప్పి తీరుతుంది. ఏ ఒక్క తీవ్రవాది కూడా ప్రాణాలతో మిగిలి ఉండరు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సామ రంగారెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం బిజెపి కార్పొరేటర్లు కొప్పుల నర్సింహ రెడ్డి, నాయకోటి పవన్, కళ్లెం నావజీవన్ రెడ్డి, బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, బిజెపి చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్, యోగిరాజ్, శ్రీధర్ గౌడ్, వేణు గౌడ్ మరియు జిల్లా నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆయామక ప్రజలపై ఉగ్ర దాడీ అమానుషం....



సోమాజిగూడ/మేజర్ న్యూస్: పహెల్గం ఉగ్రదాడి అత్యంత హేయమైన మరియు అనాగరికమైన చర్య అని అన్నారు బంగారు తెలంగాణ రియల్ ఎస్టేట్స్ మార్కెటింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ అన్సార్ హుస్సేన్. జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో జరిగిన దాడిలో 27 మంది పర్యాటకులు మరణించడాన్ని మరియు దాదాపు 20 మంది సభ్యులు గాయపడ్డారన్న వార్త అత్యంత హృదయ విచారకమైనదని అన్సార్ హుస్సేన్ తెలియజేశారు. మృతుల కుటుంబాలకు సంఘం తరపున ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరుస్తు దాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరారు. ఈ దాడిని భారతదేశ సభ్యులందరూ ముక్తకంఠంతో ఖండిస్తున్నారని, ఇది క్షమించరాని చర్యాఅని ప్రభుత్వం ఉగ్రవాదులను త్వరలోనే గుర్తించి వారిపై కఠినాటి కఠినమైన చర్యలను తీసుకోవాల్సిందిగా కోరారు.

## డీహెచ్ఎల్ ఎక్స్ ప్రెస్, సాయి లైఫ్ సైన్సెస్ గోగ్రీన్ ప్లస్ భాగస్వామ్యం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రపంచంలోని ప్రముఖ అంతర్జాతీయ ఎక్స్ ప్రెస్ సర్వీస్ ప్రొవైడర్ అయిన డిహెచ్ఎల్ ఎక్స్ ప్రెస్ వారు గ్లోబల్ కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్మెంట్ అండ్ మాన్యుఫాక్చరింగ్ ఆర్గనైజేషన్(సీఆర్ డీఎంఓ) అయిన సాయి లైఫ్ సైన్సెస్ తో డిహెచ్ఎల్ వారి ఎమిషన్-లేని షిప్పింగ్ సొల్యూషన్-గోగ్రీన్ ప్లస్(జిజిపి)ను ఉపయోగించడానికి భాగస్వామ్య ఒప్పందం చేసుకున్నట్లు డీహెచ్ఎల్ ఎక్స్ ప్రెస్ దక్షిణాసియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆర్ఎస్ సుబ్రమణియన్, సాయి లైఫ్ సైన్సెస్ సీఎఫ్ఓ శివరామకృష్ణన్ చిత్తోర్ బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం సాయి లైఫ్ సైన్సెస్ ఎస్ఎఎఫ్ ను ఉపయోగించడం ద్వారా దాని అంతర్జాతీయ లాజిస్టిక్ అవసరాల కోసం 90 శాతం వరకు గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను తగ్గిస్తుందన్నారు. సాయి లైఫ్ సైన్సెస్ 300కు పైగా గ్లోబల్ ఇన్నోవేటర్ ఫార్మా, బయోటెక్ కంపెనీలతో కలిసి ఔషధ ఆవిష్కరణ, అభివృద్ధి, వాణిజ్యీకరణ వేగాన్ని వేగవంతం చేయడానికి పనిచేస్తుందన్నారు. సాయి లైఫ్ సైన్సెస్ తన కీలకమైన అంతర్జాతీయ షిప్పింగ్ మార్గాల్లో గోగ్రీన్ ప్లస్ ను ఉపయోగిస్తుందన్నారు. ఇలా ఇఎస్ జి ప్రాధాన్యతలు, సుస్థిరత రోడ్ మ్యాప్ ను బలోపేతం చేస్తుందన్నారు. ఈ భాగస్వామ్యం స్థిరమైన లాజిస్టిక్స్ పరిష్కారాల ఉపయోగం, కస్టమర్లకు వారి డీకార్బనైజేషన్ ప్రయాణంలో మద్దతు ఇవ్వడానికి డిహెచ్ఎల్ ఎక్స్ ప్రెస్ మిషన్ లో మరొక మైలురాయిని సూచిస్తుందన్నారు.

# రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ నిర్మాణాలు...





- కాప్రాలో అక్రమ నిర్మాణాల జోరు
- పట్టించుకొని అధికారులు
- చైన్ మెన్ ల చేతివాటం
- భవనానికో రేటు
- చైన్ మెన్ ల రూటే సపరేటు
- అధికారుల కను సన్నల్లోనే నిర్మాణాలు

కాప్రా మేజర్ న్యూస్: కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపులేకుండా పోతుంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ప్రతి నిర్మాణంలో మున్సిపల్ సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారనే విమర్శలున్నాయి. సర్కిల్ పరిధిలో పలు చోట్ల రెసిడెన్షియల్ నిర్మాణాలకు అనుమతులు తీసుకుని కమర్షియల్ భవనాలను నిర్మిస్తున్నా అధికారులు కన్నెత్తి చూడకపోవటం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రధాన రహదారికి పక్కనే పక్క కమర్షియల్ భవనాలు అంతస్తుల కొద్ది వెలుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువైయ్యారు.

టౌన్ ప్లానింగ్ లో 'ఒకే ఒక్కడు '

కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలోని డీసీపీ సెలవులో ఉండగా ఉన్న టీపీఎస్ ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని అందిన కాడికి సోమ్ము చేసుకుంటున్నాడు. ఫీల్డు వర్కు పేరుతో బయటే ఉంటూ అన్ని పనులు చక్కబెట్టుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఎప్పుడు కార్యాలయంలో అతనిసీటు ఖాళీగానే దర్శణమిస్తోంది. ఎల్ఆర్ఎస్ పేరుతో ఫిల్డు వర్కు అంటూ భవన నిర్మాణదారులకు చుక్కలు చూపిస్తున్నారు. ఎఎస్ రావునగర్, చర్లపల్లి, కాప్రా, పద్మశాలీ టౌన్ షిప్, హెచ్బీకాలనీలోని పలు కాలనీల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నా ఏలాంటి చర్యలు చేపట్టడం లేదు. కాగా అక్రమ నిర్మాణాలను గుర్తించి సెంట్రింగ్ బాక్సులను తోలగించినా యథేచ్ఛగా నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్నాయి. ఇటీవల అధికారులు గుర్తించిన నిర్మాణాలు ఎన్ని ? నేడు వాటి పరిస్థితి ఎమిటో చూస్తే అధికారులు పనితీరు ఎమేరకు ఉందో తెలుస్తోందని స్థానికులు ఆరొపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలకు తగిన చర్యలు చేపట్టాలని పలు వురు విజ్ఞప్తి చేస్తున్నారు.



# కూకట్ పల్లిలో సినీనటి అనన్య సందడి

## మిఠాయి దుకాణాన్ని ప్రారంభిస్తున్న సినీనటి అనన్య



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):కెపిహెచ్బి కాలనీ (9త్) ఫేస్ ఐటెన్షన్ లైన్ బుధవారం సినీ నటి అనన్య సందడి చేశారు. ఈ సందర్భంగా స్వీట్ వన్ షాప్ ప్రారంభించారు. అనంతరం నటి అనన్య మాట్లాడుతూ... నగరంలో కార్పొరేట్ స్వీట్ షాపులు ఉన్నప్పటికీ ఈ స్వీట్ వన్ షాప్ స్వచ్ఛత, నాణ్యత ప్రమాణాలు ఇక్కడి ప్రత్యేకత అని అన్నారు. ఎమ్మెల్యే అరకపుడి గాంధీ, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, ప్రముఖులు పాల్గొన్నారు. కూకట్ పల్లి ప్రజలు భారీగా హాజరై మిఠా యిలు కొనుగోలు చేశారు. అనంతరం షాపు మేనేజింగ్ డైరెక్టర్ శంకర్ నారాయణ మాట్లాడుతూ తాను 30 ఏండ్లుగా క్యాటరింగ్ రంగంలో అపారమైన అనుభవాన్ని ఘడిం చానని తెలిపపారు. రుచికరమైన వంటలను అందించి కస్టమర్ల మన్ననలు పొందామని, అదే స్ఫూర్తితో నగరంలో కార్పొరేట్ స్వీట్ షాపులకు దీటుగా పేద మధ్యతరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని తమ స్వీట్ వన్ షాపు(199కె.జి) తక్కువ ధరలకే నాణ్యమైన, స్వచ్ఛమైన, రుచికరమైన స్వీట్లు అందుబాటులో ఉంచా మని అన్నారు. నగరంలో ఇప్పటి వరకు నాలుగు షాపులను ప్రారంభించామని తెలి పారు. వనస్థలిపురం, చింతల్, నిజాంపేట్ లోని హైదర్ నగర్ మరియు కూకట్ పల్లి లో ప్రారంభించామని పేర్కొన్నారు.

# సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది

## వివేకానంద నగర్ డివిజన్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ పేర్కొన్నారు.వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ, శ్రీనివాస నగర్, వడ్డేపల్లి ఎనక్లేవ్ నుండి ధీనబంధు కాలనీ బ్రిడ్జి వరకు, బాగ్ అమీర్ కాలనీల లో రూ. 1 కోటి 6 లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే బిటీ, సీసీ రోడ్ల నిర్మాణము పనులకు కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు తో కలిసి ముఖ్యఅతిథిగా చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నానని తెలిపారు. కాలనీ బస్తీలలో మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని తెలియచేసారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అధికారులకు సూచించారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని చెప్పారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. వివేకానంద నగర్ డివిజన్ శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, నాయినేని చంద్రకాంతరావు, సంజీవరెడ్డి సీనియర్ నాయకులు గొట్టిముక్కుల పెద్ద భాస్కర్ రావు, శ్రావణి రెడ్డి, ఎండి ఇబ్రహీం, ఆంజనేయులు, బాబు, మోహన్ రావు, జగదీష్ గౌడ్, శ్రీనివాస్, జై, అఖిల్ వివేకానంద కాలనీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, మెడికల్ సొసైటీ ప్రెసిడెంట్ జిపి రెడ్డి, వడ్డేపల్లి ఎంక్లేవ్ సెక్రటరీ సంతోష్ రావు, భగవాన్ సొసైటీ సభ్యులు నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిజాంపేట బిజెపి అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో ఉగ్ర దాడులకు నిరసనగా క్యాండిల్ ర్యాలీ




నిజాంపేట్ మేజర్ న్యూస్ : జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో చోటుచేసుకున్న దారుణమైన ఉగ్రవాద దాడిని నిరసిస్తూ, ఆ దాడిలో మృతి చెందిన వారికి సంతాపంగా నిజాంపేట్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి హనుమాన్ టెంపుల్ వరకు బుధవారం నిజాంపేట బిజెపి అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, బిక్షపతి యాదవ్ లు మాట్లాడుతూ మొన్న వెస్ట్ బెంగాల్ నిన్న జమ్మూ కాశ్మీర్లో పహల్గామ్ లో ఇలా ఏదో ఒక ప్రాంతంలో దేవాలయాల పైన ముఖ్యంగా నిన్న జరిగిన సంఘటనలో ఐడి కార్డ్స్ ను చూస్తూ కేవలం హిందూ పర్యాటకుల పైన పాకిస్తాన్ కేంద్రంగా ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగిస్తున్న లస్కరే తోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాదులు జరిపిన దాడిలో దాదాపు 28 మంది హిందూ పర్యాటకులు మృతి చెందడం జరిగిందన్నారు. ఈ సంఘటన దేశంలోని ప్రతి రాజకీయ పార్టీ ఖండించవలసిన అవసరం ఎంతైనా ఉందని దా రెసిస్టెన్స్ ఫ్రంట్ అనేది జమ్మూ కాశ్మీర్లో లో ఆర్టికల్ 370 రద్దయిన తర్వాత కాశ్ మీర్ హిందూ ముస్లింల ఐక్యతను చూసి ఓరువలేక హిందువుల పైన దాడులను ఉసికొలపడానికి ఏర్పాటు అయినా ఒక మతోన్మాద సంస్థ అని అన్నారు. భారతదేశం అంటేనే అనేక మతాల సాంప్రదాయాల, సమ్మేళనంతో భిన్నత్వంలో ఏకత్వం కలిగినటువంటి నా దేశంలో హిందూ మతం కింద ఎన్ని కులాలు ఉన్నా ఒకే దేశం ఒకే మతంగా ఏర్పడి హిందూ సనాతన ధర్మం పైన హిందువుల పైన జరుగుతున్నటువంటి దాడులను తిప్పి కొట్టడానికి హిందువులంతా ఐక్యమత్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దాసి నాగరాజు, గజ్జల సంతోష్, రచ్చ చక్రధర్, రవి యాదవ్, పద్మ ప్రసాద్, సచిన్, సతీష్ కృష్ణ, సురేష్ కూన ప్రసాద్, వెంకటేష్ ముదిరాజ్, నరసింహారెడ్డి, మల్లేష్ గౌడ్, సిద్ధూ, సాయికిరణ్, రఘు, కార్తీక్ వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాచిగూడ అరె కటిక సంఘానికి ఎన్నికల షెడ్యూల్డ్‌ను ప్రకటించిన ట్రస్ట్ చైర్మన్ జమాల్‌పూర్ బాల్‌రాజ్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన కాచిగూడ అరె కటిక సంఘానికి ఏన్నికలకు మే,4వ తేదిన ఏన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర అరె కటిక ట్రస్ట్ చైర్మన్ జమాల్‌పూర్ బాల్‌రాజ్ తెలిపారు. ఈ మేరకు కోఠిలోని అరె కటిక సంఘం కార్యాలయంలో ఏన్నికల షెడూల్డ్‌ను విడుదల చేశారు. కాచిగూడ అరె కటిక సంఘానికి చాలా ఏళ్లుగా ఏన్నికలు నిర్వహించలేదని,మే,4 తేదిన సంఘానికి ఏన్నికలు నిర్వహిస్తున్నట్లు,అందుకుగాను మే,23,24వ తేదిల్లో నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈనెల 25వ తేదిన నామినేషన్ల ఉపసంహరణ,మే,26వ తేదిన స్క్రూటీని కార్యక్రమం ఉటుందని ఆయన చెప్పారు. అరె కటిక సంఘం ఏన్నికల్లో పోటీచేసేందుకు ఆసక్తిగలవారు ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కేవలం ఈ సంఘంలో ఉన్న ఓటర్లు మాత్రమే ఈఏణ్నికల్లో పోటీ చేసేందుకు,ఓటు హక్కును వినియోగించవచ్చన్నారు. కాచిగూడ అరె కటికక సంఘానికి మే,4వ తేదిన ఉదయం 9.00 గంటలనుంచి సాయంత్రం 5.00 గంటలవరకు ఏన్నికలు




జరుగుతాయని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని మండల,పట్టణ,నియోజకవర స్థాయిలో అన్ని జిల్లా కేంద్రాల్లోకూడ ప్రజాస్వామ్యబద్ధంగా బ్యాలెట్ పద్ధతిలో ఏన్నికలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని సంఘాల బాధ్యులు రాష్ట్ర ఏన్నికల కమిటీని సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అరె కటిక ఏలక్షన్ కమిటీ కార్యదర్శి డా. నిజంకారి చంద్రశేఖర్,నాయకులు గెట్టికారి గోవింద్‌రాజ్,యాంకర్ ప్రేమ్‌కుమార్,సంజయ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు కొత్త స్టోర్‌లను ప్రారంభించిందిన అతిపెద్ద ఆభరణాల రిటైల్ బ్రాండ్ తనిష్క్



హైదరాబాద్, మేజర్ న్యూస్, టాటా హౌస్ నుండి భారతదేశపు అతిపెద్ద ఆభరణాల రిటైల్ బ్రాండ్ అయిన తనిష్క్, హైదరాబాద్‌లోని సన్‌సిటీ మరియు కోకాపేటలో తన గ్రాండ్ స్టోర్‌ను ప్రారంభించడంతో తన రిటైల్ ఎూ ద్ వ ు ్ర ద్ న ు విస్తరించింది.సన్‌సిటీ స్టోర్‌ను చీఫ్ పీపుల్ ఆఫీసర్ శ్రీ స్వదేశ్ కుమార్ బెహెరా మరియు రీజినల్ బిజినెస్ హెడ్ – సౌత్ శ్రీ అజయ్ ద్వివేది ప్రారంభించారు.రెండు కొత్త స్టోర్‌లు బంగారం, వజ్రాలు, కుందన్, పోల్కీ మరియు అత్యాధునికమైన డిజైన్‌లతో సహా అద్భుతమైన ఆభరణాల శ్రేణిని, అలాగే ప్రతి అభిరుచికి తగినట్లుగా ప్రత్యేకమైన వివాహ సేకరణను ప్రదర్శించాయి.డెబ్బై ఐదు వందల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న సన్‌సిటీ స్టోర్ మరియు ఎనభై ఐదు వందల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న కోకాపేట స్టోర్, అద్భుతమైన బంగారం, వజ్రాలు, కుందన్ మరియు పోల్కీలో విలక్షణమైన తనిష్క్ ఆభరణాల డిజైన్‌ల విస్తృత ఎంపికను అందిస్తుంది. దీనితో పాటు, ఈ స్టోర్ హిందూ వివాహ పవిత్ర అంశాల నుండి ప్రేరణ పొందిన 'దార్' (గాజు పొడితో పూత చేయబడిన ప్రత్యేకమైన మంగళసూత్రాలు) అందిస్తుంది.అంతేకాకుండా, ఈ స్టోర్‌లో దేవత మరియు ఆమె వివిధ రూపాల నుండి ప్రేరణ పొందిన ప్రత్యేకమైన వరమహాలక్ష్మి సేకరణ 'అర్ధ'(దేవతల రూపాలతో కూడి వున్న ఆభరణం) కూడా ఉంది.అదనంగా, ఈ స్టోర్ పురుషుల కోసం మాత్రమే ప్రత్యేకమైన ఆభరణాల శ్రేణి 'అవీర్'(రాజసం ఉట్టిపడేల) ను అందిస్తుంది, అలాగే తనిష్క్ యొక్క అంకితమైన వివాహ ఆభరణాల ఉప-బ్రాండ్ 'రివా'(సంప్రదాయమైన సేకరణ ) నుండి అద్భుతమైన ఆభరణాలను అందిస్తుంది. భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుండి మహిళల ఫ్యాషన్ ప్రాధాన్యతలకు అనుగుణంగా రివాహ్ జాగ్రత్తగా రూపొందించబడింది మరియు వివాహ షాపింగ్ కోసం ఒక-స్టాప్ గమ్యస్థానంగా అభివృద్ధి చెందింది.ఈ గ్రాండ్ ప్రారంభోత్సవంలో భాగంగా, బ్రాండ్ ఒక అద్భుతమైన ఆఫర్‌ను అందిస్తోంది, దీనిలో వినియోగదారులు ప్రతి కొనుగోలుపై ఉచిత బంగారు నాణెం పొందవచ్చులి. ఈ ఆఫర్ 2025 ఏప్రిల్ 23 నుండి ఏప్రిల్ 25 వరకు చెల్లుతుంది.ప్రారంభోత్సవం సందర్భంగా సౌత్ రీజినల్ బిజినెస్ హెడ్ శ్రీ అజయ్ ద్వివేది మాట్లాడుతూ, "భారతదేశంలో అత్యంత ప్రియమైన ఆభరణాల బ్రాండ్లలో ఒకటిగా, తనిష్క్ మా కస్టమర్లకు అసాధారణమైన సేవలను అందించడానికి అంకితభావంతో ఉందని తెలిపారు.

అన్ని తనిష్క్ స్టోర్లలో కారట్‌మీటర్ అమర్చబడి ఉంటుంది, ఇది కస్టమర్లు తమ బంగారం స్వచ్ఛతను అత్యంత సమర్థవంతంగా తనిఖీ చేయడానికి వీలు కల్పిస్తుంది. తనిష్క్ రిటైల్ చైన్ ప్రస్తుతం 300 కంటే ఎక్కువ నగరాల్లో 500o ప్రత్యేకమైన బోటిక్‌లలో విస్తరించి ఉందని పత్రికా సమావేశంలో పేర్కొన్నారు.

# ఆహారం, పానీయాలతో దూసుకెళ్తున్న డిఎస్ గ్రూప్ రూ.10,000 కోట్ల ఆదాయ మైలురాయి

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.10,000 కోట్ల ఆదాయాన్ని సాధించి దేశంలోని టాప్ 15 ఎఫ్‌ఎమ్‌సిజి సంస్థల్లో డి ఎస్ గ్రూప్ ఒకటిగా నిలిచింది. ఇందులో 42 శాతం ఆదాయం ఆహార మరియు పానీయాల విభాగం నుండి వచ్చిందని సంస్థ వెల్లడించింది. మౌత్ ఫ్రెషనర్ విభాగం 38 శాతం, హాస్పిటాలిటీ 3 శాతం, ఇతర విభాగాల ద్వారా మిగతా ఆదాయం వచ్చింది. పొగాకు విభాగం ఆదాయం 10 శాతం కంటే తక్కువగానే ఉంది.గత మూడు సంవత్సరాలలో డి ఎస్ గ్రూప్ 16 శాతం సీఏజీఆర్ వృద్ధిని నమోదు చేసింది. ముఖ్యంగా ఆహారం మరియు పానీయాల విభాగం 19 శాతం సీఏజీఆర్‌తో ముందడుగు వేసింది. సంస్థ వినియోగదారులకు నాణ్యమైన అనుభవం అందించడంలో కట్టుబడి ఉందని పేర్కొంది. సంస్థ 150 మంది సూపర్ స్టాకిస్టులు, 5000 మందికి పైగా పంపిణీదారుల ద్వారా దేశవ్యాప్తంగా 15 లక్షల రిటైల్ దుకాణాలకు ప్రత్యక్షంగా చేరుకుంటోంది. పరోక్షంగా 35 లక్షల దుకాణాలకు సైతం చేరుకుంటోంది.

ఆధునిక వాణిజ్యం, ఈ-కామర్స్‌లో పెట్టుబడులు పెడుతూ, ఏఐ, ఆటోమేషన్ వంటి భవిష్యత్తు సాంకేతికతలపై దృష్టి సారిస్తోంది. ఈ సందర్భంగా డిఎస్ గ్రూప్ వైస్ చైర్మన్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ, రూ.10,000 కోట్ల ఆదాయం సాధించటం సంస్థకు ఆర్థికంగా మాత్రమే కాదు, దేశ అభివృద్ధిలో భాగస్వామిగా నిలిచినట్టు కూడా నిదర్శనమని పేర్కొన్నారు. 2029 నాటికి రూ.20,000 కోట్ల ఆదాయం లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు.

సమాజ సేవా కార్యక్రమాలలోనూ డిఎస్ గ్రూప్ ముందుంది. పర్యావరణ పరిరక్షణకు నిబద్ధతతో గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, కార్బన్-నీటి తటస్థత లక్ష్యాలను అనుసరిస్తోంది. సంస్థ ఈ ఎస్ జి ప్రమాణాలను బలోపేతం చేస్తోంది.క్యాచ్ బ్రాండ్ ద్వారా డిఎస్ గ్రూప్ లవణాలు, మసాలాలు, వంట పదార్థాల్లో పేరుపొందింది. 1987లో స్ప్రింక్లర్ల ద్వారా మొట్టమొదటి ఫ్రీ-ఫ్లోయింగ్ ఉప్పును ప్రవేశపెట్టింది. సుగంధ ద్రవ్యాలలో క్రయోజెనిక్ గ్రైండింగ్ టెక్నాలజీని వినియోగించి పరిశ్రమలో ప్రథముడిగా నిలిచింది.పానీయాల విభాగంలో సహజ వసంత జలాన్ని 1999లో హిమాలయాల నుండి తీసుకురావడం ద్వారా ముందడుగు వేసింది. క్యాచ్ బ్రాండ్ ద్వారా బంగారం, వెండి రేకులతో తయారయ్యే వర్క్ ఉత్పత్తుల్లోనూ కంపెనీకి గౌరవమున్న గుర్తింపు ఉంది. వీటిని పేటెంట్ చేసినటువంటి ప్రత్యేక సాంకేతికతతో త య ా ర ు చ ే స ్త ు ం ద ి . మిఠాయిలలో పాస్ పాస్, సిల్వర్ పెరల్స్, పల్స్ వంటి బ్రాండ్లతో డిఎస్ గ్రూప్ భారతీయ మార్కెట్లో కీలక స్థానాన్ని ఏర్పరుచుకుంది.



పల్స్ బ్రాండ్ 9 సంవత్సరాలుగా హార్డ్-బాయిల్డ్ క్యాండీల విభాగంలో ముందంజలో ఉంది. ఇటీవల విడుదలైన పల్స్ గోల్డ్‌వినియోగదారులకి కొత్త రుచిని పరిచయం చేసింది. చింగిల్స్, ఫ్రూ, లువిట్ వంటి బ్రాండ్లతో కాన్ఫెక్షనరీ విభాగాన్ని విస్తరించింది.పాల ఉత్పత్తుల్లో క్లీర్, ఓవిస్ బ్రాండ్లతో మార్కెట్లో అడుగుపెట్టింది. రజనిగంధ బ్రాండ్‌తో మౌత్ ఫ్రెషనర్ విభాగంలో తిరుగులేని నాయకత్వాన్ని ప్రదర్శించింది. ఈ బ్రాండ్ల విజయానికి వినియోగదారుల అభిరుచులపై లోతైన అవగాహన, సాంస్కృతిక మార్కెటింగ్, పటిష్టమైన పంపిణీ వ్యవస్థ ప్రధాన కారణాలుగా పేర్కొంది.డిఎస్ గ్రూప్ 2000 సంవత్సరం నుండి హాస్పిటాలిటీ రంగంలోనూ ఉంది. నైనిటాల్, జిమ్ కార్బెట్‌లో పేరుపొందిన హోటళ్లు నిర్వహిస్తోంది. రాబోయే మూడేళ్లలో 10 నుంచి 12 హోటళ్లను నెలకొల్పే లక్ష్యంతో రూ.1000 కోట్ల పెట్టుబడిని ఏర్పాటు చేస్తోంది. వ్యవసాయం, ఫ్యాషన్ సహా లగ్జరీ రిటైల్‌లోనూ ప్రవేశించింది. పర్యావరణ పరిరక్షణ, నీటి వనరుల వినియోగంలో సమతుల్యత వంటి అంశాలలో డి ఎస్ గ్రూప్ కట్టుబడిన సంస్థగా అభివృద్ధి చెందుతోంది.

# సి ఐ ఐ తెలంగాణ శాఖ చైర్మన్‌ను అభినందించిన ట్రాపసా



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సి ఐ ఐ ) తెలంగాణ రాష్ట్ర శాఖ కు చైర్మన్ గా ఎన్నికైన రాచమల్లు ఫోర్జింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్. శివ ప్రసాద్ రెడ్డి ని ట్రాపసా సభ్యులు, గాంధీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. బుధవారం రంగారెడ్డి నగర్ లో ని ఆయన కంపెనీ లో శివ ప్రసాద్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ ప్రసాద్ రెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు. 40 సంవత్సరాలుగా రక్షణ రంగం, అంతరిక్ష విడి భాగాలను తయారు చేసే పరిశ్రమను నడిపిస్తూనే సమాజానికి సేవ చేస్తున్నారని అన్నారు. జిల్లా పరిషత్ గాంధీ నగర్ పాఠశాల అభివృద్ధి లో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. పాఠశాల లో విద్యా వాలంటీర్లకు జీతాలు అందజేస్తున్న ఆయన గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తి అన్నారు. సామాజిక స్పృహ కలిగిన శివ ప్రసాద్ రెడ్డి సి ఐ ఐ కి చైర్మన్ కావడం హర్షనీయం అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ట్రాస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రమేశ్వర్ రెడ్డి, గాంధీనగర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాములు, యూటీఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జయసింహ రెడ్డి, , ట్రాపసా కుత్బుల్లాపూర్ అధ్యక్షులు వినోద్ జాదవ్, చైర్మన్ కొల వెంకటేష్, కోశాధికారి శ్రీశైలం,టియుడబ్ల్యుజె మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, వైష్ణవి గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ నరసింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి నిరసన తెలిపిన జనసేన పార్టీ నాయకులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడులకు నిరసనగా కూకట్ పల్లి నియోజకవర్గం 5వ ఫేస్ జనసేన పార్టీ కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు .ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్ జనసేన పార్టీ ప్రచార కార్యదర్శి సాగర్, కూకట్ పల్లి జనసేన పార్టీ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ లు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో 28 మంది ఉగ్రవాదుల దాడిలో మరణించడం బాధాకరమన్నారు. అదేవిధంగా ఉగ్ర దాడిలో మరణించిన వారందరికీ జనసేన పార్టీ తరఫున నివాళులు తెలియజేస్తున్నామన్నారు. ఉగ్రవాదుల దాడులకు నిరసన తెలుపుతూ వరుసగా మూడు రోజులపాటు జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టబోతున్నామని తెలిపారు. ఉగ్రవాదుల దాడి నిరసనగా ఈరోజు సాయంత్రం క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి మీడియా కోఆర్డినేటర్ కొల్లా శంకర్, భోగాది వెంకటేశ్వరరావు, ఎన్ . నాగేంద్ర ,వేముల మహేష్ , పసుపులేటి ప్రసాద్ పోలిపోయిన శ్రీనివాస్ , పాదం సూర్య, మోహన్ , నవీన్ , క్రాంతి, శంకర్రావు, పులగం సుబ్బు , వీర మహిళలు మహిళలు అనిత గాలి యార్ల శిరీష , పాల్గొన్నారు

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన సరస్వతి జూనియర్ కాలేజీ విద్యార్థులు




సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్ ఫలితాల్లో బంజారాహిల్స్ రోడ్ నెం. 10లోని శ్రీ సరస్వతి జూనియర్ కాలేజీ విద్యార్థులు సత్తా చాటారు. ఆదివారం కాలేజీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో కళాశాల చైర్మన్ రామ సుబ్బయ్య ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెకండియర్ ఎంపీసీలో జాస్మిత అనే విద్యార్థిని 990 మార్కులు సాధించగా సెకండియర్ బైపీసీలో రుషి 989 మార్కులు, ఫస్టియర్ ఎంపీసీలో సత్యజిత్ 462, ఫస్టియర్ బైపీసీలో రోహిత్ 432 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇంటర్ ఫస్టియర్‌లో ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో 99 శాతం ఉత్తీర్ణతతో పాటు జూనియర్ ఎంఈసీలో 96 శాతం ఫలితాలు వచ్చాయని తెలిపారు. మొత్తంగా ఇంటర్మీడియట్‌లో 97 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. కళాశాల స్థాపించిన అయిదేళ్లలో ప్రతియేటా ఫలితాలు ఉత్తీర్ణత శాతం పెరుగుతూనే ఉన్నదని ఆయన అన్నారు. తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ సునీల్, అకడమిక్ హెడ్ నరేందర్, ప్రిన్సిపాల్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితనీ కలిసిన బి.ఆర్.ఎస్ పార్టీ లీగల్ సెల్ న్యాయవాది జక్కుల లక్ష్మణ్



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : తెలంగాణ సంస్కృతిని ప్రపంచదేశాలు కొనియాడేల చేసిన గొప్ప నాయకురాలు , భారత జాగృతి అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అని బి.ఆర్.ఎస్ లీగల్ సెల్ న్యాయవాది జక్కుల లక్ష్మణ్ అన్నారు. బుధవారం ఆమెని మర్యాద పూర్వకంగా కలిసి. పుష్పా గుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 న జరగబోయే బారి బహిరంగ సభలో లీగల్ సెల్ న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేస్తామని తెలిపారు..లక్ష్మణ్ చేసే లీగల్ సేవలను కవిత ఈ సందర్భంగా అభినందించారు.

# సుంకిశాల ప్రాజెక్టు పనులు పరిశీలించిన ఎండీ

## -వేగంగా సుంకిశాల ప్రాజెక్టు పనులు

## -జలమండలి ఎండీ అశోక్ రెడ్డి వెల్లడి





హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):నాగార్జున సాగర్ వద్ద నిర్మిస్తున్న సుంకిశాల ప్రాజెక్టు నిర్మాణ పనుల్ని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సందర్శించారు.జలమండలి ఉన్నతాధికారులతో కలిసి ప్రాజెక్టు పనులను ఆయన బుధవారం సందర్శించి పైప్ లైన్ విస్తరణ పనులు.. సుంకిశాల ఇంటేక్ వెల్ నిర్మాణ పనులు పరిశీలించారు.ప్రాజెక్టు పైపు లైన్ పనుల్ని ఎండీ పరిశీలించారు. పైపు విస్తరణ పనులలో ప్రత్యేక దృష్టి సారించాలని ఏజెన్సీ అధికారులకు సూచించారు. నాణ్యత లో నిర్లక్ష్యం వహించకూడదు అని సూచించారు.ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ...ప్రస్తుతం సివిల్, టన్నెల్, ఎలక్ట్రికల్, పైపు లైన్ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. వీటిలో టన్నెల్, ఎలక్ట్రికల్ పనులు తుది దశకు చేరుకున్నాయని.. సివిల్ వర్క్స్ ఇంకా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రిటైనింగ్ వాల్ శిధిలాల తొలగింపు పనులు శరవేగంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం ఎండీ అశోక్ రెడ్డి సుంకిశాల టన్నెల్ గేట్ రిటైనింగ్ వాల్ ఓ పక్కకు ఒరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు..
శిధిలాల తొలగింపు పురోగతిని అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు.
సిమెంట్ శిధిలాల తొలగింపు పనులలో వేగం పెంచమని అధికారులను ఆదేశించారు. అలాగే పునర్ నిర్మాణం సంబంధించిన డిజైన్ లు వెంటనే సమర్పించాలని నిర్మాణ సంస్థ ప్రతినిధులతో అన్నారు. సైడ్ వాల్ పునర్నిర్మాణం పనులు టైం లైన్లు నిర్దేశించుకుని పనులను పురోగతిని సమీక్షించుకుంటూ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.శిథిలాలను తొలగించడానికి పంపు రూమ్ పై ఉపరితలంలో ప్రత్యేకంగా రోప్ వే ని నిర్మాణం చేస్తున్నామని.. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రేన్ల ద్వారా సిమెంట్ శిధిలాలను వేగంగా తొలగింపు చేస్తామని ఈ సందర్భంగా ఎండీకి నిర్మాణ సంస్థ ప్రతినిధులతో తెలిపారు. పంప్ రూమ్ వైపు ఉన్న మిడిల్ టన్నెల్ పనులు పరిశీలించారు. వర్షాలు రాకముందే బండ్ నిర్మాణం, టన్నెల్ ప్లగ్గింగ్ పనులు పూర్తి చేయాలని, అందుకు రెండు షిఫ్టుల్లో పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రతి ఇంటేక్ టన్నెల్ వద్ద రిజర్వాయర్ వైపు గేట్లను ఏర్పాటు చేయమని చెప్పారు. తద్వారా రిటైనింగ్ వాల్ పై వత్తిడి తగ్గించుకోవడానికి అవకాశం ఉందని అన్నారు. గేట్ తో పాటు స్క్రీన్లను ఏర్పాటు చేయాలని, దానివల్ల వర్షా కాలంలో వరద సమయంలో చెట్లు ఇతర వస్తువులు కొట్టుకొని వచ్చే అవకాశాలు ఉంటాయని, ఈ స్క్రీన్ల తో వాటిని అడ్డుకోవచ్చని వివరించారు.సాధారణంగా నాగార్జున సాగర్ రిజర్వాయర్ లో డెడ్ స్టోరేజీలో 131 టీఎంసీలు, 510 అడుగుల నీరు ఉన్నంత వరకు వాడుకునే వెసులుబాటు ఉంటుంది. వేసవిలోనూ తాగునీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు ప్రభుత్వం సుంకిశాల ఇంటేక్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టింది. నాగార్జున సాగర్ లో జలాలు డెడ్ స్టోరేజికి పడిపోయినా.. ఈ ప్రాజెక్టు ద్వారా నగరానికి తాగునీరు అందించవచ్చు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ టీవీ శ్రీధర్, సీజీఎం మహేష్, జిఎంలు, ప్రాజెక్టు అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గీతంలో సిబ్బంది శ్రేయస్సు కోసం క్రీడా పోటీలు..

### మూడు రోజుల పాటు అలరించనున్న బ్యాడ్మింటన్, క్యారమ్ టోర్నమెంట్లు





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవి ద్యాలయం ,హైద రాబాదులోని అధ్యాపకులు, సిబ్బంది మధ్య స్నేహం, వారి శ్రేయస్సును ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహిస్తున్న మూడు రోజుల బ్యాడ్మింటన్,క్యారమ్ టోర్నమెంట్ బుధవారం ప్రారంభమైంది. డైరెక్టరేట్ ఆఫ్ స్పోర్ట్స్ తో కలిసి గీతం హైదరాబాద్ మహిళా సెల్ నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీలలో బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్, మహిళల డబుల్స్, మిక్స్ డ్ డబుల్స్, అలాగే క్యారమ్ పురుషుల, మహిళల డబుల్స్ విభాగాలలో పోటీలున్నాయి. ఏప్రిల్ 23న ప్రారంభమైన, 25వ తేదీ (శుక్రవారం) వరకు కొనసాగే ఈ పోటీలలో వివిధ విభాగాల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొంటూ, క్రీడా-జట్టు స్ఫూర్తిలను ప్రదర్శిస్తున్నారు. విజేతలను వారి ప్రతిభ, అంకితభావాన్ని గుర్తించేలా ముగింపు వేడుకలో ప్రశంసా పత్రాలను ఇచ్చి సత్కరించనున్నారు. ప్రారంభోత్సవంలో గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, వివిధ విభాగాల అధ్యాపకులు, సిబ్బందితో సహా పలువురు ఉత్సాహంగా పాల్గొన్నారు. డైరెక్టరేట్ ఆఫ్ స్పోర్ట్స్ సహకారం, మద్దతుతో సీఎస్ఈ విభాగం ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్ ఈ టోర్నమెంటును సమన్వయం చేస్తున్నారు. ఈ చొరవ, అధ్యాపకులు, సిబ్బంది వృత్తిపరంగా, వ్యక్తిగతంగా నిరంతరం అభివృద్ధి చెందేలా, సమ్మిళిత, శ్రేయస్సు ఆధారిత ప్రాంగణ సంస్కృతిని పెంపొందించడానికి గీతం హైదరాబాద్ నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తోంది.

## జమ్మూకాశ్మీర్‌లో ఉగ్ర దాడులుకు బీజేపీ ప్రభుత్వ వైఫల్యమే కారణం

### - పహల్గామ్ విధ్వంసకర ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### - ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పహల్గామ్‌లోని బైసరన్‌లో నిరాయుధులైన పర్యాటకులను లక్ష్యంగా జరిగిన భయంకరమైన ఉగ్రవాద దాడిని ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. జమ్మూకాశ్మీర్ లో ఉగ్ర దాడులు జరగడానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వ వైఫల్యమే కారణమని అయన ఆరోపించారు. పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ నిరసన ప్రదర్శనలు దేశవ్యాప్తంగా నిర్వహించాలని ఆప్ కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఆప్ తెలంగాణ కమిటీ హైదరాబాద్, ట్యాంక్ బండ్, అంబెడ్కర్ విగ్రహం వద్ద బుధవారం ప్రదర్శన నిర్వహించింది. ఈ సందర్భంగా ఆప్ శ్రేణులు కొవ్వత్తులు వెలిగించి పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు అర్పించి ఉగ్రవాదం నశించాలి, శాంతిని కాపాడాలని పెద్దఎత్తున నినాదాలు చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.. జమ్మూకాశ్మీర్‌లో "పూర్తి సాధారణ స్థితి" గురించి బిజెపి పదేపదే వాదించడం బూటకమని నిన్నటి ఉగ్రవాదుల దాడులతో తేటతెల్లమైందని అన్నారు. మోదీ ప్రభుత్వం దూకుడుగా వ్యవహరిస్తూ దేశంలో ప్రజాస్వామ్య స్వరాలను అణచివేయడం తప్ప, శాంతి భద్రతలను అందించడంలో ఘోరంగా విఫలమైందని దుయ్యబట్టారు. జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రదాడులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని, పౌరులు, నివాసితులు, వలస కార్మికులు మరియు ఇప్పుడు పర్యాటకులపై దాడులు ఆందోళనకరంగా పెరుగుతున్నాయని, ఇది కేంద్ర నిఘా వర్గాల వైఫల్యమేనని, భారతదేశ జాతీయ భద్రత 'అత్యున్నతమైనది' కాబట్టి దిద్దుబాటు చర్యలు వెంటనే చేపట్టాలని అయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బీజేపీ తన రాజకీయ లాభం కోసం ఈ విషాద సంఘటనను సాకుగా ఉపయోగించుకునే ఏమైనా చేస్తే తిప్పికొడతామని అయన హెచ్చరించారు. పహల్గామ్ బాధితులకు ఆప్ ప్రగాఢ సానుభూతిని మరియు వారి కుటుంబాలకు సంఘీభావం తెలియజేస్తున్నామని డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు జావీద్ షరీఫ్, సుధారాణి, డా. లక్ష్మ నాయుడు, కొడంగల్ శ్రీనివాస్, మౌనిక, షాబాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బౌద్ధనగర్ సర్కిల్ 29లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు





సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ డివిజన్ సర్కిల్ 29 పరిధిలో ప్రభుత్వ పరిమితులను పక్కన పెట్టి ఇష్టానుసారంగా నిర్మిస్తున్న నిర్మాణాలపై ఫిర్యాదులు రావడంతో బుధవారం రోజున జీహెచ్ఎంసి ఉన్నత అధికారుల ఆదేశాల అనుసారం అక్రమ నిర్మాణాలను స్థానిక పోలీస్ ల సహకారంతో మరియు ఎస్.టి.ఎఫ్. టీమ్ తో కలిసి అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు సెక్షన్ ఆఫీసర్, చైన్ మెన్‌లు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామీ ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు



కాప్రా,మేజర్ న్యూస్: కాప్రాలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను ఆలయ నూతన ధర్మకర్తల ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు.
బుధవారం ఈవో కృష్ణమా చార్యులు ఆధ్వర్యంలో చండియవనం, శతకలశ అభిషేకం, స్వామి అలంకరణ,పుష్పార్చన వంటి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాదవితరణ గావించారు.ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొబ్బనూరి నాగశేషు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం నూతన ధర్మకర్తల మండలి సభ్యులు పడమటి మల్లారెడ్డి, పి. బాబురావు,జి. సత్యనారా యణ, నరేందర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, పి.వినోద్ కుమార్, ఆలయ క్లర్క్ శ్రీనివాస్, సీని యర్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్, టి.శ్రీ హరి, నాగరాజు,శివకుమార్, ప్రదీప్, అలీ, ముస్తఫా, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఆకుల సంతో ష్, మనోజ్, అజీజ్,కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జి.అరుణ్ కిరణ్, డి.అజయ్, విజయ్, అభి, గౌతమ్, వినయ్ భక్తులు పాల్గొన్నారు

## పహాల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రదాడులను ఖండిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




కాప్రా, మేజర్ న్యూస్: పహాల్గామ్ లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడులను ఖండిస్తూ బుధవారంసాయంత్రం మీర్ పేట్ హెచ్ కాలనీ డివిజన్ లో బీజేపీ నాయకులు నిరసన ర్యాలీ నిర్వహించారు. వివేకానంద విగ్రహం నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎన్ వీ ఎస్ ఎస్ ప్రభాకర్, డివిజన్ అధ్యక్షులు రామ్ ప్రదీప్ మునుగంటి సంధ్య రెడ్డి,చల్ల ప్రభాకర్, శాంతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# పహల్గామ్ ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**-పాకిస్తాన్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది**

**-బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్**

చార్మినార్ మేజర్ న్యూస్:జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద గాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్ వెల్లడించారు. ఈ ఘటనలో ఇప్పటివరకు 26 మందికి పైగా మరణించడం బాధాకరమని పేర్కొన్నారు. పాకిస్తాన్ జమ్మూ కాశ్మీర్లో ప్రేరేపిస్తున్న ఈ ఉగ్రదాడులను భారత్ సమర్థవంతంగా ఎదుర్కొని తగిన బుద్ధి చెబుతుందని ఆయన హెచ్చరించాడు. ఈ ఉగ్రదాడికి పాకిస్తాన్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కాశ్మీర్లో శాంతి విరసిల్లి పర్యాటకం ఎంతో అభివృద్ధి చెందిందని, దీంతో జమ్ము కాశ్మీర్ ప్రజలు ఎంతో ఆనందంగా జీవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్ ప్రజలు శాంతియుతంగా ఆనందంగా జీవించడం జీర్ణించుకోలేని పాకిస్తాన్ ఈ ఉగ్రదాడులకు ప్రేరేపించిందని ఆయన విమర్శించారు. కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ కి బుద్ధి చెప్పి పుల్వామా వంటి ఉగ్ర దాడులను కూడా భారత్ సమర్థవంతంగా ఎదుర్కొందని ఆయన వెల్లడించారు. పాకిస్తాన్ తన తీరు మార్చుకోకపోతే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఇలాంటి చర్యలను భారత ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని తగిన విధంగా బుద్ధి చెబుతుందని ఆయన పేర్కొన్నారు.

# ఉగ్రవాదుల దాడికి నిరసనగా దిష్టిబొమ్మ దహనం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః జమ్మూకాశ్మీర్‌లో టూరిస్టులపై జరిగిన దాడికి నిరసనగా బీజేపీ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. బుధవారం ఎల్బీనగర్ చౌరస్తాలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం చేసి, ఉగ్రవాద దాడులను ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దాడులు దేశ శాంతి భద్రతలను భంగపరిచే హేయమైన చర్య అని, అమాయక పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేసిన ఈ చర్యలు మానవత్వానికి మచ్చ అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని, దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే, గాయపడిన వారికి తక్షణ సహాయం అందించాలని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కేవలం మతం ఆధారంగా దాడులు చేస్తున్న ఈ ఉగ్రవాద సిద్ధాంతాలు ఉన్న వారిని ఉరితీయాలన్నారు. కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, వంగ మధుసూదన్ రెడ్డి, కార్పొరేటర్లు పవన్, నవజీవన్ రెడ్డి, ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంటరీ కో కన్వీనర్ బండారి భాస్కర్, బీజేపీ మహిళా మోర్చా సెక్రటరీ నందికొండ గీతారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు తవ్వారు....వదిలేశారు

**ఇబ్బంది పడుతున్న బస్తీవాసులు.. వాహనదారులు**





మలక్పేట్ మేజర్ న్యూస్ :మలక్పేట్ సైదాబాద్.. రోడ్డును తవ్వి వదిలేశారు. దీంతో గత మూడు నెలలుగా బస్తీ వాసులు, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళ్తే సైదాబాద్ డివిజన్ పరిధి, అస్మాన్ ఘట్ గాంధీనగర్, లంబాడి బస్తి, సైదాబాద్ కాలనిలకు కనెక్టివిటీ రోడ్డును, కొత్తగా సిసి రోడ్డు వేయడానికి మూడు నెలల క్రితం తవ్వి వదిలేశారు. అప్పటినుంచి ఆ రహదారిపై ప్రయాణించే వాహనదారులు, పదాచారులు ఇబ్బందులు పడుతూ.. రోడ్డు ప్రమాదాల భారీనపడి గాయాల పాలవుతున్నారు. ప్రమాదాలు జరిగే విషయాన్నీ స్థానికులు అనేకసార్లు జిహెచ్ఎంసి అధికారులకు విన్నవించుకున్న స్పందన లేదని ఆరోపించారు. మూడు నెలలుగా తాము పడుతున్న బాధలను సదర్ కాంట్రాక్టర్, అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని వెంటనే రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని, లేకుంటే జోనల్ కమిషనర్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.(మలక్పేట్ జోన్ సూర్య దిన పత్రిక విలేకరి నయీమ్ ).

# ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణచివేయాలి

**-హిందువులపై దాడులు హేయమైన చర్య**

**-గాయపడిన వారు త్వరగా కోలుకోవాలి**

**-మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం**

**-రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి**




కూకట్ పల్లి మేజర్ న్యూస్:జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో టూరిస్టులపై జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ఉగ్రవాద సంఘటన హృదయ విదార కరమైనదని రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి అన్నారు. జమ్మూ కాశ్మీర్ లో జరిగిన హిందువులపై ఉగ్ర దాడిని నిరసిస్తూ హైదర్ నగర్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు ఈ సందర్భంగా చెన్నమనేని స్రవంతి మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల ద్వారా జమ్ము కాశ్మీర్ లో ప్రజా జీవనం సర్వసాధారణంగా జరుగుతున్న సందర్భంలో ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరం అని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వంలో దేశం మొత్తం ఎలాంటి ఉగ్రవాద సంఘటనలు జరగకుండా ప్రశాంత జీవనం గడుపుతున్న సమయంలో చూసి ఓర్వలేని కొన్ని దుష్టశక్తుల పన్నాగం ఇది.

దేశ ప్రజలందరూ ముక్తకంఠంతో ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలని కేంద్ర ప్రభుత్వానికి అండగా ఉన్నారు. ఉగ్రవాద చర్యలను భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు పసిగడుతూ దుశ్చర్యలు జరగకుండా కఠినంగా వ్యవహరిస్తున్నదన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఉగ్రవాదుల పట్ల, వారి దుర్మార్గపు చర్యల పట్ల కఠినంగా ఉంటారనేది ప్రపంచానికి మొత్తం తెలుసు అని స్పష్టం చేశారు.

కుటుంబ సభ్యులను కోల్పోయిన వారికి భగవంతుడు మనోధైర్యాన్ని, శక్తి ని కల్పించాలని కోరుకుంటున్నాం. ఈ దుర్ఘటనలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలి. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు తీవ్ర సంతాపాన్ని, సానుభూతిని తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం రవి కుమార్ యాదవ్, సురభి రవీందర్ రావు,

# ఎంఎన్ జె క్యాన్సర్ హాస్పిటల్‌లో మురుగునీటి ఓవర్ ఫ్లోను పరిశీలించిన ఈడి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):లక్డికపూల్ ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్‌లో మురుగునీటి ఓవర్‌ఫ్లో సమస్యను జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్ అధికారులతో పరిశీలించారు.అలాగే, ప్రాజెక్టు డివిజన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 400 ఎంఎం డయా ఆర్‌సీసీ సీవరేజ్ లైన్ టన్నెలింగ్ పనులను పరిశీలించారు. క్యాన్సర్ హాస్పిటల్ వద్ద మురుగునీటి లోడ్‌ను మళ్లించి, తరచూ జరిగే ఓవర్‌ఫ్లోను నివారించేందుకు శాశ్వత చర్యల కోసం పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

# మే 9 నుంచి 11వ తేదీ వరకు హైదరాబాద్‌లో హెచ్ జె ఎఫ్



అమీర్ పేట,మేజర్ న్యూస్:ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇన్‌ఫార్మా మార్కెట్స్ మే 9 నుంచి 11వ తేదీ వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లోని హాల్ 4లో 17వ ఎడిషన్ హైదరాబాద్ జ్యువెలరీ పెర్ల్ %డ% జెమ్ ఫెయిర్ ను నిర్వహించడానికి సిద్ధంగా ఉంది. దాని శ్రేష్ఠత వారసత్వాన్ని కొనసాగించడానికి సిద్ధంగా ఉన్న హెచ్ జె ఎఫ్ 2025 ఆభరణాల పరిశ్రమలోని అత్యుత్తములను,ముఖ్యంగా దక్షిణ భారతదేశం నుండి అందరినీ ఒకచోట చేర్చుతుంది.ఇది సాంప్రదాయ బంగారు వినియోగానికి బలమైన కోట మాత్రమే కాదు,ఆభరణాల డిజైన్,ఎగుమతుల్లో అభివృద్ధి చెందుతున్న శక్తి కేంద్రం.ఈ సంవత్సరం హెచ్ జె ఎఫ్ హైదరాబాద్,ముంబై,జైపూర్,కేరళ,బెంగళూరు, కోయంబత్తూర్, చెన్నై వంటి నగరాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రముఖ భారత బ్రాండ్లు, తయారీదారుల నుండి అద్భుతమైన ఆభరణాల శ్రేణిని ప్రదర్శిస్తుంది.దాని ప్రతిష్టకు తోడు,ఈ ఎక్స్‌పో బడోలియా జెమ్స్ వంటి ప్రీమియం భాగస్వాములను స్వాగతిస్తుంది.పరిశ్రమలో పెరుగుతున్న తన ప్రభావాన్ని,ఉన్నత స్థాయిని హైలైట్ చేస్తుంది.ప్రముఖ ప్రదర్శనకారులలో శ్రీ శుభం జ్యువెలర్స్,గుప్తా గోల్డ్,%మా% గోల్డ్,చింతామణి గోల్డ్, స్కై గోల్డ్, మిడాస్ టచ్, పుష్ప జ్యువెలర్స్, హెచ్ కె జ్యువెలర్స్, జైగులాబ్ దేవ్ వంటి మరెన్నో బ్రాండ్స్ ఉన్నాయి. ప్రీమియర్ బీటుబి జ్యువెలరీ ఎగ్జిబిషన్‌గా,హెచ్ జె ఎఫ్ 2025.... 8,000 కంటే ఎక్కువ మంది వాణిజ్య సందర్శకులను ఆకర్షిస్తుందని, 220పైగా ప్రదర్శనకారులను ఆతిథ్యం ఇస్తుందని అంచనా వేయబడింది.తాజా ఆభరణాల ట్రెండ్‌లు, ప్రత్యేకమైన బ్రాండ్ సేకరణలు, అత్యాధునిక డిజైన్‌లను ఆవిష్కరిస్తుంది. హై-టెక్ సిటీ జ్యువెలరీ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్, తెలంగాణ బులియన్ జెమ్స్ అండ్ జ్యువెలర్స్ ఫెడరేషన్, తెలంగాణ పాన్ బ్రోకర్స్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్,పాట్ మార్కెట్ జ్యువెలర్స్ అసోసియేషన్ వంటి కీలక పరిశ్రమ సంఘాల మద్దతుతో ఈ ఫెయిర్ దక్షిణాది జ్యువెలరీ మార్కెట్ వృద్ధిని పెంచడంలో తన కీలక పాత్రను పునరుద్ఘాటిస్తుంది.ఈ సందర్భంగా భారత ఇన్ఫార్మా మార్కెట్స్ మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ ముద్రాస్ మాట్లాడుతూ.. 16 సంవత్సరాల వారసత్వంపై నిర్మించబడిందని, ఈ "హైదరాబాద్ జ్యువెలరీ పెర్ల్ అండ్ జెమ్ ఫెయిర్".భారతదేశంలో ఆభరణాల వ్యాపారం కోసం అత్యంత విశ్వసనీయ,ప్రీమియం ప్లాట్‌ఫామ్‌లలో ఒకటిగా స్థిరపడిందన్నారు.ప్రతి ఎడిషన్‌తో,ఉత్పత్తులను ప్రదర్శించడానికి మించి ఒక పర్యావరణ వ్యవస్థను సృష్టించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామని,మేము ఆవిష్కరణ, హస్తకళ, వారసత్వం, వ్యాపారాన్ని ఒకే పైకప్పు క్రిందకు తీసుకువస్తామ ని అన్నారు.

## జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు

అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ఃజమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్ సమీపంలో మంగళవారం బైసరాన్ మైదానంలోవద్ద జరిగిన ఘోర ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు, ఈ ఉగ్రవాదులను పట్టుకుని అదే మైదానంలో విక్షణరహితంగా కాల్చివేయాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. దువ్వూరు ద్వారకానాథరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉగ్రవాద దాడిలో 28 మంది అమాయక ప్రజలు మృతి చెందడం ఎంతో విషాదకరమని,ఉగ్రవాద దాడిని దేశ ప్రజలందరు ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించాలన్నారు. ఆయుధంలేని పౌరులపై ఉగ్రవాదులు ఆకస్మిత్తుగా అమానుషంగా దాడికి పాల్పడి,శాంతి,మానవత్వం,జాతీయ సమైక్యతపై జరిగిన దాడిగా కేంద్ర ప్రభుత్వం పరిగణించాలన్నారు. బాధితులకు మద్ధతుగా ఐ.ఎం.ఏ. తెలంగాణ రాష్ట్ర శాఖ తమ సంఘీభావంను తెలియజేస్తుందని, ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుని,బాధితులకు పూర్తిగా న్యాయం చేయాలని, ఇలాంటి సంఘటనలు తిరిగి జరుగకుండా చూడాలని ఆయన పేర్కొన్నారు. ఈ దాడిని ఖండించిన వారిలో అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డా. వి. ఆశోక్,యాక్షన్ కమిటీ చైర్మన్ డా. కె. ఆశోక్‌రెడ్డి,ఆర్థిక కార్యదర్శి డా. టి. దయాల్‌సింగ్‌లు తీవ్రంగా ఖండించారు.